విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలుబడుతున్న

ప్రజా స్వేచ్ఛ

PRAJA SWECHA

రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక

తెలుగు మాసపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన ప్రతి మండలం నుండి విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

+91 9381910611 , 7989289492



www.prajaswecha.com

# ప్రజా స్వేచ్ఛ

PRAJA SWECHA

రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక






| హైదరాబాద్ | సంచిక : 1 | సంపుటి : 121 | ఎడిటర్ : తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి | అక్టోబర్ 2024 | వెల : రూ 10/- |
|---|---|---|---|---|---|




వీలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలుబడుతున్న
ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక
తెలుగు మాసపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన ప్రతి మండలం నుండి విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
+91 9381910611 , 7989289492

www.prajaswecha.com

# ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక



హైదరాబాద్ | సంచిక : 1 | సంపుటి : 121 | ఎడిటర్ : తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి | అక్టోబర్ 2024 | వెల : రూ 10/-



## విద్యారంగంలో హుస్నాబాద్ అభివృద్ధికి పెద్దపీట

యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ కాంప్లెక్స్ శంకుస్థాపనలో మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి

కరీంనగర్,

విద్యారంగంలో హుస్నాబాద్ మరింత ముందుకు తీసుకువెళతామని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. హుస్నాబాద్‌కు అంతర్జాతీయ స్థాయిలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ కాంప్లెక్స్ -మిగతా 3 లో

## నాణ్యమైన విద్య అందించడమే

# సర్కార్ లక్ష్యం



- 5వేల పాఠశాలలను మూసేసిన ఘనుడు కేసీఆర్
- లక్షల కోట్లు అప్పులు చేసినా..టీచర్ల నియామకం చేపట్టలే
- పాఠశాలల్లో కనీస మౌళిక వసతులు విస్మరించారు
- అందరికీ సమాన విద్యా అందించాలన్నదే సర్కార్ లక్ష్యం
- కొందుర్గు గురుకుల స్కూల్ శంకుస్థాపనలో సీఎం రేవంత్ రెడ్డి

రంగారెడ్డి

తెలంగాణలో ఉన్న ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందించడమే ఈ ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. వైద్య సదుపాయాలను మెరుగుపరిచి ఆరోగ్య తెలంగాణను ఆవిష్కరిస్తామన్నారు. గత కెసిఆర్ ప్రభుత్వం లక్షల -మిగతా 3 లో



## టాటా ట్రస్ట్స్ చైర్మన్‌గా నోయల్ టాటా

- బోర్డు ఏకగ్రీవ నిర్ణయంతో ఊహాగానాలకు చెక్

ముంబై,

టాటా ట్రస్ట్స్ చైర్మన్‌గా నోయల్ టాటా నియమితులయ్యారు. రతన్ టాటా తుదిశ్వాస విడిచిన నేపథ్యంలో ఆయన వారసుడిగా నోయల్ టాటాను ఎంపిక చేస్తూ బోర్డు నిర్ణయం తీసుకుంది. నోయల్ రతన్ టాటాకు వరసకు సోదరుడు అవుతారు. సవతి తల్లి సిమోన్ టాటా కుమారుడు. ఆయన ఇప్పటికే టాటా గ్రూపులోని పలు -మిగతా 3 లో



## బీజేపీ, బీఆర్ఎస్ రెండూ ఒకటే

- కవితకు బెయిల్ రావడమే నిదర్శనం
- పేదల పొట్టగొడుతున్న బిజెపి ప్రభుత్వం
- కొండా సురేఖ, సీతక్కలపై కావాలనే దుష్ప్రచారం
- మీడియా సమావేశంలో పిసిసి చీఫ్ మహేశ్ కుమార్

హైదరాబాద్,

బీజేపీ, బీఆర్ఎస్ రెండూ ఒకటేనని చెప్పడానికి లిక్కర్ కేసులో కవితకు బెయిల్ రావడమే నిదర్శనమని తెలంగాణ పీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్ ఆరోపించారు. అదే కేసులో అరెస్ట్ అయిన మనీష్ సిసోడియా కు బెయిల్ రావడానికి ఎందుకు అన్ని నెలలు పట్టిందని ఆయన ప్రశ్నించారు. బీజేపీ పదేళ్ల కాలంలో బీద ప్రజల పొట్ట కొట్టిందని, దేశంలో -మిగతా 3 లో



## కులగణనపై రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ

హైదరాబాద్,

తెలంగాణలో సమగ్ర కులగణనపై రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే చేయనున్నట్లు జీవోలో పేర్కొన్నారు. సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ, రాజకీయ, కుల అంశాలపై సర్వే చేయనున్నట్లు ఉత్తర్వుల్లో సీఎస్ శాంతికుమారి -మిగతా3 లో

## మూసీ మురికిని ఏం చేస్తారు



- మూసీలో ఉన్నవారంతా పేదలే
- వారికి అండగా బిజెపి ఉంటుంది
- 370 ఆర్టికల్ ముగిసిన చరిత్ర
- మీడియాతో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

హైదరాబాద్

మూసీ పరివాహక ప్రాంతాల్లో పేదోళ్ల ఇళ్లు కూల్చడాన్ని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి మరోసారి ఖండించారు. వారికి బీజేపీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. మూసీ పరివాహక ప్రాంతాల్లో ప్రజలు ఎంతో కష్టపడి చిన్నచిన్న స్థలాలు కొనుక్కున్నారని, వారికి ప్రభుత్వమే అన్నీ అనుమతులు ఇచ్చి ఇప్పుడు కూలుస్తామని చెప్పడం దారుణమని ఆయన అన్నారు. కూల్చివేతలు అంత ఈజీ -మిగతా3 లో



## డీఎస్పీగా క్రికెట్ సీరాజ్

నియామక పత్రం అందచేసిన డిజిపి

హైదరాబాదీ టీమిండియా క్రికెటర్ మహ్మద్ సిరాజ్‌కు ఇంటి స్థలం, ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించిన సంగతి తెలిసిందే. ఈ ఏడాది ఆగస్టు నెలలో జూబ్లీహిల్స్ రోడ్ నంబర్ 78లో 600 చదరపు గజాల స్థలాన్ని సిరాజ్‌కు కేటాయిస్తూ రెవెన్యూ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. తాజాగా సిరాజ్‌కు డీఎస్పీ పోస్టు -మిగతా 3 లో



## కేంద్రం నుంచి నిధులు తేవడంలో విఫలం

కాంగ్రెస్, బిజెపిలపై హరీష్ రావు ఫైర్

హైదరాబాద్,

తెలంగాణకు రావాల్సిన నిధుల కోసం పోరాడడంలో బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు ఘోరంగా విఫలమయ్యాయని మాజీ -మిగతా 3 లో

## కులమతాలకు అతీతంగా అందరికీ విద్య

- విద్యావిధానంలో విప్లవాత్మక మార్పులు
- ప్రపంచంతో పోటీపడే విధంగా తీర్చిదిద్దే లక్ష్యం
- లక్ష్మీపురంలో గురుకులానికి శంకుస్థాపనలో భట్టి



ఖమ్మం,

కుల, మతాలకు అతీతంగా అందరినీ సమన్వయపరుచుకుంటూ ముందుకెళ్తున్నామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. అన్ని వర్గాల వారి కోసం విద్యా బుద్ధులు నేర్పేందుకు నాంది పలికామన్నారు. చదువు, వైద్యానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని చేప్పారు. విద్యా విధానంలో విప్లవాత్మక మార్పులు -మిగతా 3 లో

## మహిళా హక్కులపై చైనా తీర్మానం

**– మానవ హక్కుల మండలిలో ఆమోద ముద్ర**



జెనీవా: మహిళా హక్కులపై చైనా మరికొన్ని దేశాలు కలిసి ప్రవేశపెట్టిన తీర్మానాన్ని ఐక్యరాజ్య సమితి మానవ హక్కుల మండలి (యూఎన్‌హెచ్‌ఆర్‌సీ) సమావేశం ఏకాభిప్రాయంతో ఆమోదించింది. బీజింగ్ డిక్లరేషన్ అండ్ ప్లాట్‌ఫారమ్ ఫర్ యాక్షన్ 30వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని చైనా, స్విట్జర్లాండ్‌లోని ఇతర అంతర్జాతీయ సంస్థలు కలిసి ఈ తీర్మానాన్ని రూపొందించాయి. ఐరాసలో చైనా శాశ్వత ప్రతినిధి చెన్ జూ ఈ ముసాయిదా తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. చైనాతో పాటు డెన్మార్క్, ఫ్రాన్స్, కెన్యా, మెక్సికోలు కలిసి ఈ తీర్మానాన్ని మండలి సమావేశాల్లో ప్రవేశపెట్టాయి. ఈ చొరవకు 112 దేశాలు మద్దతిచ్చాయి. అంతర్జాతీయంగా మహిళా హక్కుల అభివృద్ధిలో చారిత్రిక మైలురాయిగా నిలిచిపోయిన బీజింగ్ డిక్లరేషన్, ప్లాట్‌ఫారమ్ ఫర్ యాక్షన్‌ను 1990వ దశకంలో జరిగిన నాల్గవ ప్రపంచ మహిళా సదస్సు ఆమోదించింది. గత మూడు దశాబ్దాల్లో మహిళల సామాజిక స్థితిగతులు గణనీయంగా మెరుగుపడ్డాయని చెన్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. డిక్లరేషన్‌లో పేర్కొన్న లక్ష్యాలను పూర్తిగా సాధించడంలో ఇంకా సవాళ్లు మిగిలివున్నాయన్నారు. ఆ డిక్లరేషన్ స్ఫూర్తిని పునరుజ్జీవింప చేయడం ఈ తీర్మానం ప్రధాన లక్ష్యంగా వుంది. లింగ సమానతను శీఘ్రగతిన సాధించాలన్న ఆకాంక్ష ప్రతిబింబిస్తోంది. ఈ సవాళ్లను ఎదుర్కొనడంలో అంతర్జాతీయ సహకారాన్ని బలోపేతం చేయాలని ఈ తీర్మానం కోరుతోంది. వచ్చే ఏడాదిలో లింగ సమానత్వంపై, మహిళా సాధికారతపై అంతర్జాతీయ నేతలతో సమావేశాలను ఏర్పాటు చేయాలని కూడా చైనా ప్రతిపాదించింది.

## నిరుద్యోగులకు ప్రభుత్వం దసరా కానుక

**–ఆరోగ్య శాఖలో మరో 371 పోస్టులకు నోటిఫికేషన్**

హైదరాబాద్,




నిరుద్యోగులకు తెలంగాణ ప్రభుత్వం దసరా కానుక ప్రకటించింది. ఆరోగ్య శాఖలో మరో 371 పోస్టులకు నోటిఫికేషన్ విడుదల చేసింది. 271 నర్సింగ్ ఆఫీసర్, 99 ఫార్మసిస్ట్ పోస్టుల భర్తీకి సంబంధించి మెడికల్ రిక్రూట్‌మెంట్ బోర్డు నోటిఫికేషన్ విడుదల చేసింది. రేవంత్ సర్కార్ ఇప్పటికే 7,300 పోస్టులను భర్తీ చేసింది. మరో 6,500 పోస్టుల భర్తీ ప్రక్రియ కొనసాగుతోంది. తాజాగా మరో 272 నర్సింగ్ ఆఫీసర్(స్టాఫ్ నర్స్), 99 ఫార్మసిస్ట్(గ్రేడ్ 2) పోస్టుల భర్తీ చేపట్టేందుకు సిద్ధమైంది. ఇందుకు సంబంధించి శుక్రవారం నాడు మెడికల్ అండ్ హెల్త్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డు నోటిఫికేషన్ విడుదల చేసింది. తాజాగా ప్రకటనతో మొత్తం పోస్టుల సంఖ్య 732కు పెరిగింది. అక్టోబర్ 14వ తేదీ సాయంత్రం 5 గంటల వరకూ దరఖాస్తు చేసేందుకు గడువు ఇచ్చింది. నవంబర్ 30వ తేదీన రాత పరీక్ష నిర్వహించ నున్నారు. గత నెలలో విడుదల చేసిన ఫార్మసిస్ట్, నర్సింగ్ ఆఫీసర్ పోస్టుల భర్తీ నోటిఫికేషన్‌కి అనుబంధంగా ఈ నోటిఫికేషన్ విడుదల చేసినట్టు బోర్డు తెలిపింది. గత నెలలో 2,050 నర్సింగ్ ఆఫీసర్ పోస్టులకు ఇచ్చిన నోటిఫికేషన్‌కు ఇప్పుడు అదనంగా మరో 272 పోస్టులను జతచేసింది. దీనితో మొత్తం భర్తీ చేయనున్న నర్సింగ్ ఆఫీసర్ పోస్టులు 2,322కి చేరాయి. ఈ నెల 14లోగా నర్సింగ్ ఆఫీసర్ పోస్టులకు దరఖాస్తు చేసుకోవాని బోర్డు సూచించింది. నవంబర్ 17న కంప్యూటర్ విధానంలో పరీక్ష నిర్వహించ నున్నట్లు పేర్కొంది. అదేవిధంగా గతంలో ప్రకటించిన 633 ఫార్మసిస్ట్ పోస్టులకు అదనంగా మరో 99 పోస్టులను కలుపుతూ తాజాగా మరో నోటిఫికేషన్ జారీ చేసింది. దీంతో మొత్తం ఫార్మసిస్ట్ పోస్టుల సంఖ్య 732కి చేరింది. ఫార్మసిస్ట్ పోస్టులకు సంబంధించి ఈ నెల 21 వరకు దరఖాస్తులు స్వీకరించి నవంబర్ 30న పరీక్ష నిర్వహిస్తామని బోర్డు ప్రకటించింది.

## జపాన్ సంస్థ నిహాన్ హిడాంక్యోకు నోబెల్

**అణుదాడి బాధితుల పక్షాన సంస్థ పోరాటం**



స్టాక్‌హోం: ప్రపంచ ప్రఖ్యాత నోబెల్ శాంతి బహుమతి – 2024 జపాన్‌కు చెందిన నిహాన్ హిడాంక్యో సంస్థను వరించింది. జపాన్‌లోని హిరోషిమా, నాగసాకిల్లో అణుదాడి నుంచి బయటపడిన బాధితుల పక్షాన ఈ సంస్థ పోరాడుతోంది. ప్రపంచాన్ని అణ్వాయుధ రహితంగా మార్చేందుకు క ృషి చేస్తుండడంతోపాటు బాధితుల జీవితగాథల్ని ఉదహరిస్తూ మరోసారి అణ్వాయుధాలను వాడకుండా ప్రయత్నాలు చేస్తున్నందుకు ఈ ప్రతిష్టాత్మక పురస్కారం దక్కింది."హిరోషిమా, నాగసాకి అణుబాంబు నుంచి ప్రాణాలతో బయటపడిన వారు శారీరక సమస్యలు, విషాద జ్ఞాపకాలతో జీవిస్తున్నప్పటికీ వారిని గౌరవించాలని భావిస్తున్నాం. శాంతి, విశ్వాసం పెంపొందించడానికి వారి విలువైన అనుభవాలను ఉపయోగించుకునేందుకు శాంతి బహుమతిని ఇవ్వాలని నిర్ణయించాం' అని నోబెల్ బ ృందం పేర్కొంది. జపాన్ నగరాల్లో అణ్వాయుధాల బారిన పడిన బాధితుల ఉద్యమాన్ని హిబాకుషా గా పేర్కొంటారు. దీనిలో జపాన్‌కు చెందిన 47 రాష్ట్రాల్లో పోరాడుతున్న సంస్థల ప్రతినిధులు ఉన్నారు.

# ప్రభుత్వం ఏర్పాటు చేస్తాం

**గవర్నర్‌ను కలిసి సంసిద్ధత తెలిపిన ఒమర్ అబ్దుల్లా**

శ్రీనగర్

నేషనల్ కాన్ఫరెన్స్ ఉపాధ్యక్షుడు ఒమర్ అబ్దుల్లా శుక్రవారం లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ శశాంక్‌ను కలిసి, తమను ప్రభుత్వం ఏర్పాటుకు ఆహ్వానించాల్సిందిగా కోరారు. తనకు 54మంది సభ్యుల మద్దతు వుందని చెప్పారు. కాంగ్రెస్, సిపిఎం, ఆప్, ఇండిపెండెంట్లు తనకు మద్దతు తెలియజేస్తూ ఇచ్చిన లేఖలను కూడా గవర్నర్‌కు అందజేశారు. 2019లో జమ్ముకాశ్మీర్ ప్రత్యేక ప్రతిపత్తిని కేంద్రం రద్దు చేసిన తర్వాత మొదటగా జరిగిన ఈ ఎన్నికల్లో గెలుపొందిన నేషనల్ కాన్ఫరెన్స్,. ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి తమ మద్దతు వుంటుందని కాంగ్రెస్ అంతకుముందు ప్రకటించింది. శుక్రవారం ఉదయం జరిగిన కాంగ్రెస్ శాసనసభా పక్ష సమావేశానికి ఆరుగురు ఎంఎల్‌ఎలూ హాజరయ్యారు. ఎన్‌సికి మద్దతు తెలుపుతూ సమావేశం ఏకగ్రీవంగా ఒక తీర్మానాన్ని ఆమోదించింది. అనంతరం మద్దతు లేఖలపై సంతకాలు కూడా



చేశారు. శాఖలపై ఎలాంటి అభిప్రాయ భేదాలు లేవని, భాగస్వామ్య పక్షాలన్నీ కలిసి కూర్చుని చర్చించి, నిర్ణయం తీసుకుంటాయని పిసిసి అధ్యక్షుడు తారిఖ్ హమీద్ కర్రా చెప్పారు. ఇండియా బ్లాక్ స్ఫూర్తితో జమ్ము కాశ్మీర్ ప్రజల కోసం ఎన్‌సికి మద్దతిస్తున్నామన్నారు. గవర్నర్ వద్దకు వెళ్లడానికి ముందుగానే ఆప్ కూడా మద్దతు లేఖను అందజేసింది. రాజ్యసభకు ఫరూక్ అబ్దుల్లా జమ్ముకాశ్మీర్ మాజీ ముఖ్యమంత్రి, నేషనల్ కాన్ఫరెన్స్ (ఎన్‌సి) అధ్యక్షులు ఫరూక్ అబ్దుల్లా రాజ్యసభలో పార్టీకి ప్రాతినిధ్యం వహించనున్నారు. కాశ్మీర్ సిఎంగా త్వరలో బాధ్యతలు చేపట్టనున్న ఒమర్ అబ్దుల్లా ది వీక్‌కు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో ఈ విషయాన్ని ధ్రువీకరించారు. రాజ్యసభకు ఎన్నికలు నిర్వహిస్తే ఫరూక్‌ను ఎన్నుకుంటామని, ఆయన జమ్ము కాశ్మీర్ ప్రయోజనాల కోసం పోరాడతారని చెప్పారు. జమ్ముకాశ్మీర్‌లో రాజ్యసభ ఎన్నికలు 2015లో జరిగాయి. అప్పట్లో బిజెపి-పిడిపి కూటమి మూడు స్థానాలను, ఎన్‌సి కాంగ్రెస్ కూటమి ఒక స్థానాన్ని గెలుచుకున్నాయి. వారి పదవీ కాలం 2021లో ముగిసింది. ఆ తరువాత ఎన్నికలు జరగకపోవడంతో ఇక్కడి నుంచి కొత్తగా రాజ్యసభకు ఎవరూ ఎంపిక కాలేదు.

# కాంగ్రెస్ ఓటమికి కారణాలనేకం


**-బీజేపీతో ఐఎన్ఎల్‌డీ కూటమి లోపాయికారీ అవగాహన**
**- కొంపముంచిన అసమ్మతి**
**-హ్యాండిచ్చిన దళితులు**
**- ఐదు నెలల్లోనే ఓట్లకు భారీగా గండి**
**- హర్యానాపై పోస్ట్‌మార్టం**

చండీగఢ్

హర్యానా శాసనసభ ఎన్నికలలో వచ్చిన అనూహ్య ఫలితాలు రాజకీయ పరిశీలకులను సైతం ఆశ్చర్యానికి గురిచేశాయి. కాంగ్రెస్ విజయం తథ్యమంటూ ఎగ్జిట్ పోల్స్ వేసిన అంచనాలు తప్పడమే దీనికి కారణం. ఫలితాలపై కాంగ్రెస్ పార్టీ అనేక అనుమానాలు వ్యక్తం చేస్తోంది. వీటిపై ఎన్నికల కమిషన్‌కు ఈ నెల 9న ఫిర్యాదులు కూడా అందజేసింది. ఓట్ల లెక్కింపు సమయంలో ఈవీఎంలను 'పూర్తిగా ఛార్జింగ్' చేశారన్నది కాంగ్రెస్ ప్రధాన అభియోగం. ఈవీఎంలను పూర్తిగా ఛార్జింగ్ చేయకూడదని, అలా చేస్తే వాటిని తారుమారు చేశారనో లేదా మార్చేశారనో అనుమానించాల్సి వస్తుందని ఆ పార్టీ వాదిస్తోంది. కాంగ్రెస్ పార్టీ ఇప్పటి వరకూ పది శాసనసభ స్థానాలకు సంబంధించి ఫిర్యాదులు అందించింది. మరికొన్ని స్థానాలపై కూడా ఫిర్యాదులు ఇస్తామని తెలిపింది. ఎన్నికల ఫలితాలు వెలువడిన మరునాడే కాంగ్రెస్ తన తొలి ఫిర్యాదును అందజేసింది. ఫలితాలను న్యాయస్థానంలో సవాలు చేస్తామని కూడా కాంగ్రెస్ ప్రకటించింది. ఈ నేపథ్యంలో ఫలితాల ప్రకటనలో ఏవైనా అవకతవకలు జరిగాయా లేక ఓటమికి కాంగ్రెస్ పార్టీ సాకులు వెతుకుతోందా అనేది పరిశీలించాల్సిన అవసరం ఉంది.

**బీజేపీతో ఐఎన్ఎల్‌డీ కూటమి 'అవగాహన'**

శాసనసభ ఎన్నికలలో ఐఎన్ఎల్‌డీ, బీఎస్పీ, హెచ్‌ఎల్‌పీ పార్టీలు కూటమిగా ఏర్పడి పోటీ చేశాయి. ఆ పార్టీలు ముందుగానే బీజేపీతో అవగాహన కుదుర్చుకున్నాయని వార్తలు వచ్చాయి. సిర్సా శాసనసభ స్థానంలో జరిగింది అదే. అక్కడ బీజేపీ తన అభ్యర్థిని ఉపసంహరించుకొని హర్యానా లోక్‌హిత్ పార్టీ (హెచ్‌ఎల్‌పీ)కి మద్దతు తెలిపింది. ఇది కేవలం



ఆ ఒక్క సీటుకే పరిమితం కాలేదు. సిర్సా లోక్‌సభ స్థానం పరిధిలోని దబ్వాలీ, రనియా, ఎలెనాబాద్ శాసనసభ స్థానాలలో బీజేపీ అభ్యర్థులకు చాలా తక్కువ ఓట్లు పడ్డాయి. ఈ మూడు అసెంబ్లీ సెగ్మెంట్లు సిర్సా లోక్‌సభ స్థానం పరిధిలోనివి. ఐదు నెలల క్రితం జరిగిన లోక్‌సభ ఎన్నికలలో ఈ మూడు స్థానాలలో బీజేపీకి వచ్చిన ఓట్లతో పోలిస్తే ఇప్పుడు ఏకంగా లక్ష ఓట్లు తగ్గాయి. దబ్వాలీలో బీజేపీకి ఓటేసిన వారిలో 82 శాతం, ఎలెనాబాద్‌లో 72 శాతం, రనియాలో 65 శాతం మంది ఈసారి ఆ పార్టీకి ఓటేయలేదు. సంస్థాగతంగా ఎంతో బలముందని చెప్పుకునే బీజేపీ కొన్ని స్థానాలలో 70 శాతం ఓట్లను కోల్పోవడం సాధారణంగా జరిగే పని కాదని, దీని వెనుక ఏదో వ్యూహం ఉండవచ్చునని పరిశీలకులు తెలిపారు. అయితే ఈ ఓట్లు కాంగ్రెస్‌కు పడలేదు. వాస్తవానికి దబ్వాలీలో కాంగ్రెస్ పార్టీ కూడా 18 వేల ఓట్లను కోల్పోయింది. అంటే దీనర్థం బీజేపీ ఓట్లన్నీ ఐఎన్ఎల్‌డీ నేతృత్వంలోని కూటమికే పడ్డాయని స్పష్టమవుతోంది. లోక్‌సభ ఎన్నికలతో పోలిస్తే ఈ మూడు స్థానాలలో బీజేపీ ఓటింగ్ గణనీయంగా పడిపోయినప్పటికీ మిగిలిన మూడు స్థానాలలో మాత్రం పెరగడం గమనార్హం. లోక్‌సభ ఎన్నికలలో సిర్సాలోని తొమ్మిది అసెంబ్లీ స్థానాలలోనూ కాంగ్రెస్ ఆధిక్యత కనబరచింది. ఇప్పుడు వీటిలో రెండు స్థానాలను ఐఎన్ఎల్‌డీకి, ఒక దానిని బీజేపీకి కోల్పోయింది. కాంగ్రెస్‌కు వెన్నుదన్నుగా నిలిచిన జాట్లు, దళితుల ఓట్ల కోసమే ఐఎన్ఎల్‌డీ కూటమి కూడా వెంపర్లాడింది. రెండు స్థానాలలో బీజేపీకి వచ్చిన మెజారిటీ కంటే ఈ కూటమికే ఎక్కువ ఓట్లు లభించాయి.

**దెబ్బతీసిన 'తిరుగుబాట్లు'**

తిరుగుబాటు అభ్యర్థుల కారణంగా కాంగ్రెస్ పార్టీ అనేక స్థానాలను కోల్పోయిన మాట వాస్తవం. ఉచనా కలాన్, కల్కా, బద్రా, గొహానా స్థానాలలో తిరుగుబాటు అభ్యర్థులు గణనీయంగా ఓట్లు సాధించి కాంగ్రెస్ విజయావకాశాలను దెబ్బతీశారు. అయితే ఇక్కడో ట్విస్ట్ ఉంది. కొన్ని స్థానాలలో కాంగ్రెస్ అధికార అభ్యర్థుల కంటే తిరుగుబాటు అభ్యర్థులకే ఎక్కువ ఓట్లు వచ్చాయి. పుండ్రి, అంబాలా కంటోన్మెంట్, బల్లబ్‌ఘర్, బహదూర్‌ఘర్ వంటి స్థానాలు ఇందుకు ఉదాహరణ. టిక్కెట్ల కేటాయింపులో కాంగ్రెస్ ఘోరంగా విఫలమైందని దీనిని బట్టి అర్థమవుతోంది. సర్వేలను విశ్వసించకపోవడం, సొంతగా నిర్వహించిన సర్వేలు కూడా తప్పుడు అంచనాలు వేయడం దీనికి కారణంగా చెప్పవచ్చు.

**భూపీందర్ ఇలాకాలోనూ%ా**

%దీపేందర్ సింగ్ హూడా కుటుంబానికి కంచుకోటగా చెప్పుకునే రో%ఎ%్షతక్‌లో సైతం కాంగ్రెస్ ఓట్లకు భారీగా గండి పడింది. లోక్‌సభ ఎన్నికలలో హూడాకు 7.83 లక్షల ఓట్లు రాగా ఆ స్థానం పరిధిలోని తొమ్మిది అసెంబ్లీ సెగ్మెంట్లలో కలిపి కాంగ్రెస్‌కు వచ్చిన ఓట్లు 5.93 లక్షలు మాత్రమే. అంటే ఆ పార్టీ రో%ఎ%్షతక్ పరిధిలో 1.9 లక్షల ఓట్లను కోల్పోయింది. దీపేందర్ తండ్రి భూపీందర్ సింగ్ హూడా ముఖ్యమంత్రి పదవికి పోటీ పడినప్పటికీ ప్రజలు కాంగ్రెస్‌కు ఓటేయకపోవడాన్ని అర్థం చేసుకోవడం కష్టంగానే ఉంది. భూపీందర్‌కు సొంత ఇలాకాలోనే ప్రజాదరణ తగ్గడం గమనార్హం. ఏ ఒక్క సర్వే దీనిని పసిగట్టలేకపోయింది.

# ఏపీకి మరో తుఫాను ముప్పు

**దక్షిణ బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం**

అమరావతి,

ఏపీకి మరో తుఫాను ముప్పు పొంచి ఉంది. దక్షిణ బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనతో రానున్న నాలుగు రోజుల్లో పలు జిల్లాలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అంచనా వేసింది. ఇది క్రమంగా అల్పపీడనంగా బలపడ నుందని వాతావరణ శాఖ హెచ్చరిక చేసింది.. అది ఈ నెల 13 నుంచి 15 మధ్య వాయు గుండంగా రూపాంతరం చెంది, ఈ నెల 17 నాటికి ఏపీ సమీపంలోనే తీరం దాటవచ్చని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది. అల్పపీడనం క్రమేణా బలపడి తుఫానుగా మారే అవకాశం ఉందని వాతావరణశాఖ అధికారులు భావిస్తున్నారు. ఈ నెల 15, 16 తేదీల్లో దక్షిణ కోస్తా ? ఉత్తర తమిళనాడు మధ్య తీరం తాకవచ్చని అంచనా వేస్తున్నారు. అల్ప పీడనం ఏర్పడిన తరువాత దీని కదలిక పైన పూర్తి స్పష్టత వస్తుందని వెల్లడించారు. అల్పపీడనం తీవ్ర వాయు



గుండంగా బలపడి, ఈ నెల 17 నాటికి ఏపీలోనే తీరం దాటవచ్చని భారత వాతావరణ శాఖ అంచనా వేస్తోంది. ఈ ప్రభావంతో రానున్న నాలుగు రోజుల్లో ఏపీలోకి దక్షిణ కోస్తా ప్రాంతంలో పాటుగా ఉత్తర తమిళనాడులో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది. ప్రధానంగా ఏపీలోని గోదావరి జిల్లాలతో పాటుగా సీమ జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణశాఖ అంచనాగా వెల్లడించింది. అదే విధంగా ఉత్తరాంధ్ర జిల్లాలతో పాటుగా కఅష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు, నెల్లూరు, వైయస్ఆర్, తిరుపతి జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లోనూ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది. ఈ రోజు రాష్ట్రంలోని పలు జిల్లాల్లో తేలికపాటి వర్షాలు కరిసే అవకాశం ఉందని వెల్లడించింది.÷ఎఫాను ప్రభావంతో రాష్ట్రంలోని దక్షిణ కోస్తా, రాయలసీమ జిల్లాల్లో ఈ నెల 14 నుంచి 16 వరకు భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అధికారులు భావిస్తున్నారు. ఇదే సమయంలో అరేబియా సముద్రంలో ఏర్పడిన అల్పపీడనం తీవ్ర అల్పపీడనంగా బలపడింది. కర్నాటక, గోవా తీరాలకు సమీపంలో కేంద్రీకఅతమై ఉన్నట్లు ఐఎండీ వెల్లడించింది. ఇది వాయవ్య దిశగా కదులుతూ రెండు లేదా మూడు రోజుల్లో మధ్య అరేబియా సముద్రంలో వాయుగుండంగా బలపడుతుందని తెలిపింది.

# నాణ్యమైన విద్య అందించడమే సర్కార్ లక్ష్యం

(మొదటి తరువాయి)

కోట్లు అప్పు చేయడమే గాకుండా విద్యారంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని అన్నారు. దాదాపు ఐదువేల పాఠశాలలను మూసేసిందని అన్నారు. రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ నియోజకవర్గ పరిధిలోని కొందుర్గులో యంగ్ ఇండియా సమీకృత గురుకుల పాఠశాల నిర్మాణానికి సీఎం రేంవత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఒక్కో స్కూల్ భవనాన్ని రూ.150 కోట్లతో 25 ఎకరాల్లో నిర్మిస్తున్నట్టు చెప్పారు. ఈ సందర్భంగా కొందుర్గులో ఏర్పాటు చేసిన సభలో సీఎం మాట్లాడారు. చదువుకున్న విద్యార్థుల కొలువుల గురించి కేసీఆర్ ఎప్పుడైనా ఆలోచించారా? అని ప్రశ్నించారు. పేదలంతా గొర్రెలు, బర్రెలు, చేపలు పెంచుకుంటూ బతకాలని కేసీఆర్ భావించారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అందరి పార్టీ, ఇది పేదల ప్రభుత్వం. లోక్‌సభ ఎన్నికల్లో భారాసకు సున్నా సీట్లు వచ్చినా.. వారి ఆలోచనా విధానం మారలేదు. కేసీఆర్ గురుకుల పాఠశాలలకు ఎక్కడా సరైన భవనాలు నిర్మించలేదు. పేద విద్యార్థులు, చదువుకునే బడులు, హాస్టళ్లు, గురుకుల పాఠశాలలను పట్టించుకోలేదు. భారాసకు మాత్రం 33 జిల్లాల్లో పార్టీ కార్యాలయాలు నిర్మించుకున్నారు. చదువుకునే విద్యార్థులను కూడా కేసీఆర్ కులాల వారీగా విభజించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ అంటూ వేర్వేరుగా గురుకులాలు పెట్టారు. గత ప్రభుత్వం 5వేల ప్రభుత్వ పాఠశాలలను మూసివేసింది. దీంతో గ్రామీణ ప్రాంత విద్యార్థులు విద్యకు దూరం అవుతున్నారు. కొన్నేళ్లుగా బదిలీలు, పదోన్నతులు లేకపోవడంతో టీచర్లలో అసహనం ఏర్పడింది. ఈ ప్రభుత్వం 21వేల మంది టీచర్లకు పదోన్నతులు ఇచ్చి ఒక నమ్మకం కలిగించిందని సీఎం వివరించారు. ఇదిలావుంటే ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల నిర్మాణాన్ని ఆర్‌ఎస్ ప్రవీణ్ ఎందుకు తప్పుపడుతున్నారని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి సూటిగా ప్రశ్నించారు. బీఆర్‌ఎస్‌లో చేరగానే ఆర్‌ఎస్ ప్రవీణ్ ఆలోచన విధానం మారిందని రేవంత్ అన్నారు. ఎస్సీ, ఎస్టీలు ఇంకా బానిసలుగానే బతకాలని భావిస్తున్నారా అని సీఎం నిలదీశారు. పదేండ్లలో బర్రెలు, గొర్రెలు ఇచ్చాడే తప్ప మంచి చదువు ఇచ్చారా అని సీఎం ప్రశ్నించారు. విద్యా వ్యవస్థలో మార్పులపై ఎంతో ఆలోచించామని, నిపుణులు, మేధావులతో ఎంతో చర్చించానని సీఎం చెప్పారు. మేధావులతో చర్చించాకే ఈ స్కూళ్ల నిర్మాణానికి నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్యను అందిస్తామని, విద్యా ప్రమాణాలు పెంచడమే తమ ప్రభుత్వ లక్ష్యమని సీఎం రేవంత్ స్పష్టం చేశారు. గత ప్రభుత్వం 5 వేల ప్రభుత్వ స్కూళ్లను మూసివేసిందని, పేదలను విద్యకు దూరం చేయాలని బీఆర్‌ఎస్ కుట్ర పన్నిందని సీఎం ఆరోపించారు. ఎలాంటి వివాదం లేకుండా టీచర్ల బదిలీలు చేపట్టామని, అర్హులైన టీచర్లందరికీ ప్రమోషన్లు, బదిలీలు చేశామని డీఎస్సీ నియామకాలను గుర్తు చేశారు. విద్యార్థుల భవిష్యత్ కోసమే యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్‌ను తీసుకొచ్చినట్లు సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. బుర్రా వెంకటేశం లాంటి వ్యక్తులు రెసిడెన్షియల్ స్కూళ్లలోనే చదివారని గుర్తుచేశారు. రూ.22 లక్షల కోట్లు ఖర్చు చేసిన కేసీఆర్ పాఠశాలలను బాగు చేయలేదని సీఎం రేవంత్ రెడ్డి విమర్శించారు. పదేండ్లలో కేసీఆర్ రూ.7 లక్షల కోట్లు అప్పు చేశారని, రెసిడెన్షియల్ స్కూళ్లలో మౌలిక వసతులు కల్పించాలనే కనీస ఆలోచన చేయలేదని కేసీఆర్ పాలనపై సీఎం రేవంత్ మండిపడ్డారు. రేవంత్ సర్కార్ 28 ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మిస్తున్న సంగతి తెలిసిందే. స్థానిక ఎమ్మెల్యే తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మూసీ మురికిని ఏం చేస్తారు

(మొదటి తరువాయి)

కాదని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డే స్వయంగా మూసీ ప్రాంతంలో పర్యటించి ప్రజలను ఒప్పించాలని డిమాండ్ చేశారు. మూసీ రిటర్నింగ్ వాల్ నిర్మించి కూడా సుందరీకరణ చేయెచ్చని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. అన్నీ డ్రైనేజీలు మూసీలోనే కలుస్తున్నాయని, కనీసం శుద్ధి జరగకుండా నేరుగా నదిలోనే ముగురునీరు కలుస్తోందని ఆయన చెప్పారు. గంగా నదిపై కేంద్ర ప్రభుత్వం అతి తక్కువ ఖర్చుతో శుద్ధి చేస్తున్న విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. మూసీ సుందరీకరణకు రూ.1.50లక్షల కోట్లు అవసరం లేదని స్పష్టం చేశారు. రేస్ కోర్స్ స్థలం అమ్మేసి మరీ సుందరీకరణ చేయడం సరైంది కాదని అభిప్రాయపడ్డారు. ఎ÷-లాన్ లేకుండా ఇళ్లు కూల్చివేస్తామని రాష్ట్ర ప్రభుత్వం చెప్పడం సరైన పద్ధతి కాదన్నారు. సీఎం దుందుడుకుగా వ్యవహరిస్తానంటే కుదరదని కేంద మంత్రి హెచ్చరించారు. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం కూడా ఇలాగే ప్రజలపై బెదిరింపులకు పాల్పడిందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. హైడ్రాకు గవర్నర్ చట్టబద్ధత కల్పించడం సాధారణ పక్రియ అని, బాధితులు ఎవరూ భయపడొద్దని చెప్పారు. మూసీ బాధితుల కోసం బీజేపీ పోరాటం చేస్తోందని ఆయన మరోసారి చెప్పుకొచ్చారు. ప్రజలు బలహీనులు కాదని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. హైడ్రా అంటే భూతం కాదని, గతంలోనూ అక్రమ నిర్మాణాలను ప్రభుత్వం కూల్చేదని ఆయన చెప్పారు. అయితే ప్రస్తుతం దాని పేరును మార్చారని, అదే హైడ్రా అని చెప్పారు. హైడ్రా ముందుగా మూసీ నదిలో ఉన్న బస్ డిపో, మెట్రో పిల్లర్స్‌ను కూల్చాలని కేంద్ర మంత్రి డిమాండ్ చేశారు. వాటిని కూల్చకుండా ముందుగా పేదవారి ఇళ్లు ఎలా పడకొడతారంటూ ఆయన ప్రశ్నించారు. ప్రజా సమస్యలపై క్షేత్రస్థాయిలోకి వెళ్లి అభిప్రాయాలు తెలుసుకునేందుకు సీఎం రేవంత్ రెడ్డి రావాలని డిమాండ్ చేశారు. మూసీలో కలిసే మురుగునీరు ఏం చేస్తారో ముందు సమాధానం చెప్పాలని సీఎంను డిమాండ్ చేశారు. నగరంలోని అన్ని ప్రాంతాల మురుగు నీరు వచ్చి మూసీలోనే కలుస్తోందని తెలిపారు. దీనిపై సీఎం ముందుగా వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. బీఆర్‌ఎస్ నేతలు తనను సంప్రదించారని వస్తున్న వార్తలను కిషన్ రెడ్డి ఖండించారు. తనను ఇప్పటివరకూ ఎవరూ సంప్రదించలేదని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. కాంగ్రెస్ హయాంలోనే మూసీ పరివాహక ప్రాంతాల్లో నిర్మాణాలు వెలిశాయని.. 40ఏళ్లుగా అక్కడ నివాసం ఉంటున్న వాళ్లకు రాష్ట్ర ప్రభుత్వమే అన్ని వసతులు కల్పించాలని కిషన్ రెడ్డి డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లో మీడియా ప్రతినిధులతో కిషన్ రెడ్డి ఇష్టాగోష్టిగా మాట్లాడారు.

# బీజేపీ, బీఆర్ఎస్ రెండూ ఒకటే

(మొదటి తరువాయి)

అధిక రేట్లు పెంచుతూ ప్రజలను ఇబ్బంది పెట్టిన బీజేపీకి బీద ప్రజల గురించి మాట్లాడే నైతిక హక్కు లేదని మండిపడ్డారు. బీద ప్రజలకు ఇబ్బందులు కలగకుండా మూసీ ప్రక్షాళన చేయడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. బీఆర్ఎస్, బీజేపీకి లోపాయికారి ఒప్పందం ఉందని, ఇరువురు కలిసి కాంగ్రెస్‌ను ఎదుర్కోవడమే టార్గెట్‌గా పెట్టుకున్నారని పీసీసీ చీఫ్ ఆరోపించారు. బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్‌పై విమర్శలు గుప్పిస్తున్న క్రమంలో హీరో అక్కినేని నాగార్జున కుటుంబంపై చేసిన వ్యాఖ్యలను తెలంగాణ అటవీ శాఖ మంత్రి కొండ సురేఖ వెనక్కి తీసుకున్నారని మహేశ్ కుమార్ గౌడ్ తెలిపారు. ఈ నేపథ్యంలో ఈ ఇష్యూ ఆ రోజే క్లోజ్ అయిందన్నారు. రేవంత్ కేబినెట్ నుంచి కొండా సురేఖను తప్పిస్తాంటూ జరుగుతున్న ప్రచారం లో ఏ మాత్రం వాస్తవం లేదన్నారు. ఈ అంశంపై పార్టీ అధిష్టానం సైతం ఎటువంటి వివరణ తమను



కోరలేదని చెప్పారు. శుక్రవారం హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ విలేకర్లతో మాట్లాడుతూ.. హీరో అక్కినేని నాగార్జున కుటుంబంపై కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలు కావాలని చేసినవి కావని ఆయన స్పష్టం చేశారు. బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి కేటీఆర్ వైఖరి వల్లే కొండా సురేఖ అలాంటి వ్యాఖ్యలు చేయాల్సి వచ్చిందన్నారు. అయినా ఆమె అలా మాట్లాడాల్సింది కాదని ఆయన అభిప్రాయపడ్డారు. ఇక ఇదే అంశంలో హీరో నాగార్జున కోర్టును ఆశ్రయించారని గుర్తు చేశారు. ఈ కేసులో కోర్టు ఏం చెబుతుందో చూద్దామన్నారు. అలాగే ఫిరోజ్ ఖాన్‌పై ఎంఐఎం దాడి ఘటనపై సైతం పీసీసీ చీఫ్ స్పందించారు. ఎంఐఎంతో స్నేహం వేరు, శాంతిభద్రతలు వేరని ఆయన పేర్కొన్నారు. ఫిరోజ్ ఖాన్‌పై దాడి విషయాన్ని సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకు వెళ్లినట్లు చెప్పారు. అయితే దాడుల విషయంలో తమ ప్రభుత్వం చాలా కఠినంగా వ్యవహరిస్తుందన్నారు. అయితే ఇతర పార్టీల నుంచి పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరిన నేపథ్యంలో ఆయా ప్రాంతాల్లో కొంత ఇబ్బందికర వాతావరణం ఎదురవుతుందని తెలిపారు.

# డీఎస్పీగా క్రికెట్ సీరాజ్

(మొదటి తరువాయి)

పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం, పోలీసు శాఖకు సిరాజ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అంతర్జాతీయ క్రికెట్ భారత దేశానికి, మన తెలంగాణకు గొప్ప పేరు, గౌరవాన్ని తెచ్చాడంటూ మొహమ్మద్ సిరాజ్‌ను సీఎం అభినందించారు. టీ20 వరల్డ్ కప్‌ను గెలిచిన అనంతరం హైదరాబాద్‌కు చేరిన సిరాజ్ మంగళవారం ఉదయం రేవంత్‌రెడ్డిని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. సిరాజ్‌ను సీఎం ఘనంగా సన్మానించారు. సిరాజ్ అంతర్జాతీయ క్రికెట్‌లో తన అద్భుతమైన ప్రతిభను ప్రదర్శిస్తున్నాడని, అందుకే ఈ రోజు అత్యున్నత స్థాయి క్రికెటర్లలో ఒకడిగా పేరు సంపాధించాడని సీఎం ప్రశంసించారు.భారత ప్లేయర్‌గా ఏడేండ్లుగా సేవలు అందిస్తుండటమేకాక, ఐసీసీ టీ20 వరల్డ్ కప్ టీమిండియా గెలుపు బృందంలో సిరాజ్ ఉన్నారు. ఆ తర్వాత హైదరాబాద్‌లో అడుగుపెట్టిన సిరాజ్‌కు హైదరాబాద్‌లో క్రికెట్ అభిమానులు ఘన స్వాగతం పలికారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా సిరాజ్‌ను సన్మానించింది.

# కేంద్రం నుంచి నిధులు తేవడంలో విఫలం

(మొదటి తరువాయి)

మంత్రి హరీశ్ రావు విమర్శించారు. గోదావరి పుష్కరాలకు తెలంగాణకు కేంద్రం మొండి చెయ్యి చూపడంపై ఎక్స్ వేదికగా ఆయన స్పందించారు. గోదావరి పుష్కరాల కోసం కేంద్రం ఆంధ్రప్రదేశ్‌కి రూ.100 కోట్ల నిధులు ఇచ్చింది.. కానీ తెలంగాణకు గుండు సున్న ఇచ్చింది. మన రాష్ట్రంలో 8 మంది బీజేపీ ఎంపీలు, ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్నా.. ఒక్క రూపాయి కూడా కేంద్రం తెలంగాణకు ఇవ్వలేదని మండిపడ్డారు. ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక నిధుల కింద రూ. 15 వేల కోట్లు మంజూరు కాగా.. తెలంగాణకు మాత్రం దక్కింది గుండు సున్నా అన్నారు. లోక్‌సభలో బీఆర్ఎస్ బలమైన స్థానంలో ఉండి ఉంటే.. ఈ అన్యాయాన్ని మేము ఎప్పటికీ సహించేవాళ్లం కాదన్నారు.ఎప్పటికైనా ఇంటిపార్టీ బీఆర్ఎస్సే తెలంగాణకు రక్షణ కవచం అన్నారు. తెలంగాణకు జరిగిన అన్యాయాలపై ఇప్పటికైనా ఆ పార్టీలు స్పందించాలని డిమాండ్ చేశారు.

## విద్యారంగంలో హుస్నాబాద్

# అభివృద్ధికి పెద్దపీట

(మొదటి తరువాయి)

రావడంతో దీనిని సాకారం చేయబోతున్నామని అన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గం, కోహెడ మండలం, తంగలపల్లిలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలకు మంత్రి పొన్నం ప్రభాకర్ భూమి పూజ చేసారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన ఇక్కడ మీడియాతో మాట్లాడుతూ.. రూ. 5 వేల కోట్లతో ఈ పాఠశాలల ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ భవనాల నిర్మాణం జరుగుతుందన్నారు. రూ.180 కోట్లతో ఒక్కో పాఠశాల నిర్మాణం జరుగుతుందని మంత్రి తెలిపారు.విద్యార్థి నాయకుడిగా మీ అందరి ఆశీర్వాదంతో హుస్నాబాద్ ఎమ్మెల్యే అయి మంత్రి అయ్యానని, విద్యా , వైద్యం , టూరిజం, పరిశ్రమలు, వ్యవసాయం, ఉపాధి కల్పన అన్నింటిపై దృష్టి సరించామని చెప్పారు. జీవో 190 ద్వారా నాలుగు గురుకులాలు ఒకే కాంప్లెక్స్‌గా విద్యను అంతర్జాతీయ స్థాయిలో తీసుకుపోవడానికి ఏర్పాటు చేశామన్నారు. నాలుగవ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు ఇక్కడే చదువుకునేల భవనాల నిర్మాణం జరుగుతుందన్నారు. విద్యాశాఖ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వద్ద ఉన్నప్పటికీ వివిధ విద్యా కార్యక్రమాల్లో తాను కూడా భాగస్వామిని అయ్యానని మంత్రి పొన్నం తెలిపారు. రాష్ట్రంలో 25 వేల పాఠశాలలకు రూ.1100 కోట్లతో మౌలిక వసతులు కల్పించామని, స్కూల్స్‌కు ఉచిత విద్యుత్, డ్రింకింగ్ వాటర్, శానిటేషన్ సిబ్బందికి జీతాలపై ప్రత్యేక చొరవ తీసుకోవడం జరిగిందన్నారు. దశాబ్దాలుగా ఎదురు చూస్తున్న ఉపాధ్యాయులకు19 వేల ప్రమోషన్‌లు, 35 వేల బదిలీలు చేశామని, డీఎస్సీ ద్వారా 10 వేల మందికి నియామక పత్రాలు అందించామని చెప్పారు. గురుకులలో మెస్ బకాయిలు చెల్లించడంతో పాటు, అద్దె బకాయిలు కూడా చెల్లిస్తున్నామని అన్నారు.

# టాటా ట్రస్ట్స్ ఛైర్మన్‌గా నోయల్ టాటా

(మొదటి తరువాయి)

కంపెనీల్లో వివిధ కీలక హోదాల్లో బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ట్రెంట్, వోల్టాస్, టాటా ఇన్వెస్ట్‌మెంట్ కార్పొరేషన్, టాటా ఇంటర్నేషనల్ కంపెనీలకు ఛైర్మన్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. టాటా స్టీల్, టైటాన్‌కు వైస్ ఛైర్మన్‌గానూ ఉన్నారు. శ్రీ రతన్ టాటా ట్రస్ట్ బోర్డులోనూ నోయల్ సభ్యుడిగా ఉన్నారు. టాటా గ్రూప్ హోల్డింగ్ కంపెనీ అయిన టాటా సన్స్‌లో టాటా ట్రస్ట్స్‌కే అత్యధికంగా 66శాతం వాటా ఉంది. అందువల్ల టాటా టస్ట్÷-సక్రు ఛైర్మన్ హోదాలో ఉన్న వ్యక్తి.. గ్రూపు కంపెనీల కార్యకలాపాలు, వృద్ధి నిర్ణయాల్లో కీలక పాత్ర పోషిస్తారు. ఇప్పటివరకు టాటా ట్రస్ట్స్ ఛైర్మన్‌గా రతన్ టాటా ఉన్నారు. ఆయన మరణంతో టాటా ట్రస్ట్స్ ఛైర్మన్ పదవి ఖాళీ అయ్యింది. ఇప్పుడు ఈ బాధ్యతలను నోయల్ టాటాకు అప్పగిస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఈ పదవి విషయంలో తొలుత వేర్వేరు పేర్లు వినిపించిన్పటికీ.. నోయల్ టాటాకే పగ్గాలు అప్పగించడం విశేషం. 1991లో రతన్ టాటాకు టాటా గ్రూప్ బాధ్యతలు అప్పగించారు. అప్పుడే ఆయన టాటా ట్రస్ట్స్ ఛైర్మన్ పదవి చేపట్టారు. టాటా గ్రూప్‌లోని రిటైల్ కంపెనీ ట్రెంట్, టాటా ఇంటర్నేషనల్ లిమిటెడ్, టాటా ఇన్వెస్ట్‌మెంట్ కార్పొరేషన్‌కు చైర్మన్‌గా / టాటా స్టీల్, టైటన్‌లకు వైస్ చైర్మన్‌గా విధులు నిర్వహిస్తున్నారు. ట్రెంట్ హయాంలో సాధించిన విజయాలు సర్వత్రా ప్రశంసలు అందుకున్నాయి. ట్రెంట్ మార్కెట్ క్యాప్ రూ.2.93 లక్షల కోట్లకు చేరుకుంది. నోయెల్ టాటా ఆగస్టు 2010 నుంచి నవంబర్ 2021 వరకు టాటా ఇంటర్నేషనల్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్‌గా కూడా ఉన్నారు. ఆయన పదవీ కాలంలో కంపెనీ టర్నోవర్ 500 మిలియన్ డాలర్ల నుంచి 3 బిలియన్ డాలర్లకు పెరిగింది.

# కులగణనపై రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ

(మొదటి తరువాయి)

వెల్లడించారు. సర్వే బాధ్యత ప్రణాళికశాఖకు అప్పగించారు. 60 రోజుల్లో సర్వే పూర్తి చేయాలని ఆదేశించారు.

# కులమతాలకు అతీతంగా అందరికీ విద్య

(మొదటి తరువాయి)

తీసుకొస్తున్నామని పేర్కొన్నారు. ప్రపంచంతో పోటీపడే విధంగా తీర్చిదిద్దుతున్నట్లు తెలిపారు. ఖమ్మం జిల్లాలోని లక్ష్మీపురంలో యంగ్ ఇండియా సమీకృత గురుకుల పాఠశాలకు శంకుస్థాపన సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. 'ఈ ఏడాది సమీకృత గురుకులాలకు రూ.5 వేల కోట్లు ఖర్చు చేస్తున్నాం. సంకల్పం, చిత్తశుద్ధి ఉంటే సాధ్యం కానిదేది లేదు. వచ్చే విద్యా సంవత్సరానికి గురుకుల భవనాలు పూర్తి కావాలి. వీటిలో సకల సౌకర్యాలు పొందుపరుస్తున్నాం. ప్రభుత్వ విద్యావిధానం నిర్వీర్యం కాకుండా చర్యలు తీసుకుంటున్నాం. విద్యాసంస్థల విద్యుత్ బిల్లులను ప్రభుత్వమే చెల్లిస్తుందని భట్టి విక్రమార్క తెలిపారు. పేద విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయి నాణ్యతతో కూడిన విద్యను అందించాలన్న లక్ష్యంతో సమీకృత గురుకులాల నిర్మాణానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. రాష్ట్రంలో విద్యావ్యవస్థను పటిష్టం చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని అన్నారు. కులమతాలకు అతీతంగా అందరినీ ఒక్కటి చేయటమే ప్రభుత్వ లక్ష్యమని.. ఇంటిగ్రేటెడ్ స్కూళ్లతో ప్రజల్లో మత సామరస్యం పెరుగుతుందని అన్నారు. కొందరు ప్రభుత్వాన్ని అవమానించటమే పనిగా పెట్టుకున్నారని అన్నారు. ప్రపంచస్థాయి ప్రమాణాలతో విద్యార్థులకు భోదన అందిస్తామని.. సకల సదుపాయాలతో ఇంటిగ్రేటెడ్ స్కూళ్లను నిర్మిస్తామని అన్నారు. ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల నిర్మాణం కోసం ఈ ఏడాదికి రూ.5వేల కోట్లు కేటాయించామని అన్నారు భట్టి విక్రమార్క. మొదటి దశలో 28 ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లకి శంఖుస్థాపన చేస్తున్నామని అన్నారు. గత ప్రభుత్వం కులం ,మతం పేరు మీద గురుకులాలు ఏర్పాటు చేశారని.. ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ద్వారా అందరూ కలిసి ఒక్క దగ్గర చదువుకుంటారని అన్నారు. రాష్ట్ర ,దేశ నిర్మాణానికి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ళు ఎంతగానో ఉపయోగపడుతాయని అన్నారు. ఇప్పటికే అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా 25 వేల పాఠశాలలో రూ. 1100 కోట్లతో మౌలిక వసతులు కల్పించామని అన్నారు.

# అమ్మవారి దయతో ప్రజలు సుభిక్షంగా ఉండాలి

-కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

-నవదుర్గా అమ్మవారునీ దర్శించుకున్న జిల్లా రాజకీయ ప్రముఖులు





జగిత్యాల ప్రజా స్వేచ్ఛ

పట్టణంలోని నవదుర్గా పీఠ క్షేత్రంలో దేవి శరన్నవరాత్రోత్సవాలు అంగరగ వైభవంగా కొనసాగుతున్నాయి. శుక్రవారం మహా పూజ, మంత్ర పుష్పం, ప్రసాద వితరణ దుర్గా అష్టమి సందర్భంగా కుమారి పూజ సుహసిని పూజ , నవజ్యోతుల పూజ లింగార్చన, బలిహారణం నిర్వహించారు. శరన్నవరాత్రోత్సవాలలో భాగంగా కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి - అహల్య జిల్లా మాజీ తొలి జెడ్పీ ఛైర్పర్సన్ దావ వసంత సురేష్ , మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ కుటుంబ సమేతంగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మాట్లాడుతూ.. అమ్మవారి దయతో ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. శక్తి స్వరూపిణి అయిన అమ్మవారిని కొలవడం ద్వారా సుఖసంతోషాలతో పాటు అష్టైశ్వర్యాలు లభిస్తాయన్నారు. అలాగే అమ్మవారిని కుటుంబ సమేతంగా దర్శించి ఓడి బియ్యం సమర్పించారు. జిల్లా మాజీ తొలి జెడ్పీ ఛైర్పర్సన్ దావ వసంత సురేష్ , మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ శత చండి హవనం నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా జడ్పీ చైర్పర్సన్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరిపై అమ్మవారి దయ ఉండాలని అమ్మవారి దయ ఉంటే సకల శుభాలు జరుగుతాయని, ఆ తల్లి కరుణ కటాక్షాలు ప్రజలపై ఎల్లవేళలా ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఎమ్మెల్సీ, మాజీ జెడ్పీ ఛైర్పర్సన్ మున్సిపల్ చైర్ పర్సన్ కుటుంబ సభ్యులకు ట్రస్ట్ సభ్యులు అమ్మవారి చిత్రపటాన్ని అందించి సన్మానించారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి ఓడి బియ్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. అమ్మవారికి బోనం సమర్పించి మొక్కులు చెల్లించి అమ్మవారిని దర్శించుకున్నారు. వేద బ్రాహ్మణుల మంత్రోత్సరణల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు, మహిళలు, భక్తులు, కార్యనిర్వాహక సభ్యులు పాల్గొన్నారు.

## పోలేపల్లి ప్రీమియర్ లీగ్ ప్రారంభం



ప్రజా స్వేచ్ఛ

మనగల్ మండలం పోలేపల్లి గ్రామం జిల్లా యువజన నాయకులు దారెడ్డి అభినవ్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పోలేపల్లి ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ శుక్రవారం ప్రారంభమయ్యింది. ఈ సందర్భంగా అభినవ్ గ్రామ యువకులకు క్రికెట్ కిట్ అందజేశారు. టోర్నమెంట్‌లో నాలుగు జట్లు పాల్గొంటున్నాయి, గెలిచిన వారికి నగదు బహుమతి అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ, కిరణ్, శ్రీను, మహేందర్, నరేష్, మల్లేష్, యశ్వంత్, నిఖిల్, నవీన్, శివ, గోపి, వెంకటేష్, చంటి, సాయి, వంశీ, ప్రభాస్, ఆకాష్ మరియు గ్రామ యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సిఎం సహాయ నిధి చెక్కులను అందజేసిన ఎమ్మెల్సీ ఎల్ రమణ




జగిత్యాల ప్రజా స్వేచ్ఛ

జగిత్యాల పట్టణం 39వార్డు చెందిన గూడూరి రామచంద్రం కు సీఎం సహాయ నిధి ద్వారా రు.60,000/ వేల చెక్కును,01వార్డుకు చెందిన గాజవాడ వీరేశం కు 15,000/- రూపాయలు మంజూరు కాగా చెక్కులను శుక్రవారం జగిత్యాల ఎమ్మెల్సీ కార్యాలయంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఎమ్మెల్సీ ఎల్ రమణ అందజేశారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పట్టణ అధ్యక్షులు గట్టు సతీష్,మాజీ జడ్పీటీసీ కొలుముల రమణ,మాజీ పాక్స్ చైర్మన్ సాగి సత్యం రావు,మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ దయ్యాల మల్లారెడ్డి, బి ఆర్ ఎస్ పట్టణ ఉపాధ్యక్షులు తాజ్ బాయ్,వొళ్ళల గంగాధర్, వనమాల నిరంజన్,ఏలేటి సురేందర్ రెడ్డి,గాజుల శ్రీనివాస్,చిలుక రాజలింగం తదితరులు పాల్గొన్నారు.

## సిద్ధిదాత్రి రూపంలో కనక దుర్గ అమ్మవారు.



జగిత్యాల ప్రజా స్వేచ్ఛ

కనక దుర్గ సేవా సమితి ఆధ్వర్యంలో అష్టలక్ష్మి దేవాలయ అవరణలో నిర్వహిస్తున్న అష్టమ దుర్గా శరన్నవరాత్రోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి.ఇందులో భాగంగా తొమ్మిదవ రోజు శుక్రవారం అమ్మవారు సిద్ధిధాత్రి రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు బాలికలకు కుమారీ పూజ, సుహాసిని పూజ . సాయంత్రం పూలంగి సేవ వేదపండితులచే మాతలచే సుహసిని పూజ,దాండియా నృత్యం సప్త హారతులు నక్షత్ర హారతి, మహిళలు, భవానీ దీక్ష స్వాములతో , మాతలు భక్తులతో అమ్మవారు మండపం భక్తుల కోలాహలం తో నిండిపోయింది అనంతరం భక్తులకు అన్నప్రసాదం కల్పించారు అనంతరం సప్త హారతులతో మండపం ప్రాంగణం భక్త కీర్తనలతో మారుమోగిందని కనక దుర్గా సేవా సమితి సభ్యులు తెలిపారు.

## తెలంగాణ సాంస్కృతిక జీవనవిధాంలో దసరాకు ప్రత్యేక స్థానం

ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



ప్రజా స్వేచ్ఛ ఆలేరు ఆర్సీ :

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గ శాసనసభ్యులు తెలంగాణ సాంస్కృతిక జీవనవిధానంలో దసరాకు ప్రత్యేక స్థానం ఉందని తెలంగాణ ప్రజలు ఆలేరు నియోజకవర్గ ప్రజలకు నిత్య విజయాలు కలగి సుఖసంతోషాలతో ఉండాలని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య అన్నారు.రాష్ట్ర ప్రజలకు బీర్ల ఐలయ్య దసరా శుభాకాంక్షలు తెలియజేశారు.

# ధర్మపురి కి బస్ డిపో ఏర్పాటుకు కృషి

-విప్ అడ్లూరి లక్ష్మణ్

-ధర్మపురి, హైదరాబాద్ ఏసీ బస్సు ను ప్రారంభించిన విప్



జగిత్యాల ప్రజా స్వేచ్ఛ

రానున్న రోజుల్లో జగిత్యాల జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రం ధర్మపురికి బస్ డిపోను తీసుకురావడానికి తనవంతు కృషి చేస్తానని,ఇట్టి విషయంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మంత్రి పొన్నం ప్రభాకర్ లు సానుకూలంగా ఉన్నారని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు.ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చొరవతో ప్రతి రోజు రాత్రి 11.30 గంటలకు ప్రముఖ పుణ్య క్షేత్రం ధర్మపురి నుండి హైదరాబాద్ కు ఏసీ బస్సు ప్రారంభించారు.ధర్మపురిలోని స్థానిక బస్ స్టాండ్లో ధర్మపురి, హైదరాబాద్ ఏసీ సర్వీస్ బస్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో శుక్రవారం రోజున ఎమ్మెల్యే లక్ష్మణ్ కుమార్ గారు, అధికారులు,మండల నాయకులతో కలిసి పాల్గొని బస్సును ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి రోజు రాత్రి 11.30 గంటలకు ప్రయాణికుల సౌకర్యార్థం ధర్మపురి నుండి హైదరాబాద్ కి ఏసీ బస్సును ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని, ఈ బస్సు వల్ల ధర్మపురికి వచ్చే భక్తులకు ప్రయాణికులకు కొంత ఇబ్బందులు తొలగుతాయని, ఇట్టి బస్సును మంజూరు చేసినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ లకు ధన్యవాదాలు తెలుపుతున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్టీసీ అధికారులు,రెవెన్యూ అధికారులు,పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వంజరి కుల విద్యార్థులు ఉత్తమ ప్రతిభతో రానించాలి

-తెలంగాణ రాష్ట్ర వంజరి సంఘం డైరెక్టర్ బొమ్మెల శంకర్

-రాష్ట్ర స్థాయిలో ర్యాంకులు సాధించిన వంజరి కుల విద్యార్థినిలకు నగదు ప్రోత్సాహకాలు అందజేత





జగిత్యాల ప్రజా స్వేచ్ఛ

వంజరి కుల విద్యార్థులు సమాజంలో విద్య యొక్క ప్రముఖ్యతను గుర్తించి ఉన్నత చదువుల్లో ఉత్తమ ప్రతిభతో రానించాలని తెలంగాణ రాష్ట్ర వంజరి సంఘం డైరెక్టర్ బొమ్మెల శంకర్ అన్నారు.ప్రతి సంవత్సరం ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర వంజరి సంఘం పదవ తరగతి మొదలుకొని ఇంటర్మీడియట్ పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చి జి పి ఏ, స్టేట్ ర్యాంకులు సాధించిన రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న తమ వంజరి కుల విద్యార్థినిలకు ఒక్కొక్కరికి నగదు రూ.లు 10,000/- ప్రోత్సాహకాలు అందజేస్తుండగా గత విద్యాసంవత్సరం 2023 - 2024 కు గాను జగిత్యాల జిల్లాలో జీపిఏ, స్టేట్ ర్యాంకులు సాధించిన వంజరి విద్యార్థినిలకు రాష్ట్ర సంఘం ద్వారా మంజూరైన నగదు ప్రోత్సాహకాలను జిల్లా నుండి ఎంపికైన 14మంది కుల విద్యార్థినిలకు అందజేసే కార్యక్రమాన్ని శుక్రవారం జగిత్యాల జిల్లా కోరుట్ల మండల కేంద్రంలోని శ్రీ షిర్డీ సాయిబాబా మందిరంలో రాష్ట్ర వంజరి సంఘం డైరెక్టర్, జగిత్యాల జిల్లా వంజరి సంఘం అధ్యక్షులు బొమ్మెల శంకర్ ఆధ్వర్యంలో రాష్ట్ర డైరెక్టర్ లు ఆరె శంకర్, ముస్కరి తుకారాం లు ఏర్పాటు చేశారు.ఈసందర్భంగా బొమ్మెల శంకర్ మాట్లాడుతూ రాష్ట్ర వంజరి సంఘం ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం ఉన్నత చదువుల్లో రానించిన వంజరి భావితరాల విద్యార్థులకు తన చేతులమీదుగా ఈ ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు అందజేయడం తనకు సంతోషంగా ఉందని అన్నారు. సామజిక వెనుకబాటుతనాన్ని అనుభవిస్తున్న వంజరి కుసుమాలు పోటీ ప్రపంచంలో ప్రభుత్వ పాఠశాలలు కళాశాలల్లో, సాధారణ విద్యాసంస్థలలో చదివినా కార్పొరేట్ విద్యాసంస్థల విద్యార్థులకు దీటుగా చదువుల్లో రానిస్తూ ఉత్తమ ప్రతిభను చాటుతున్నారని అన్నారు. అయితే పాలకులు,ప్రభుత్వాలు గుర్తించి చేయూతనిస్తే వంజరి కుల విద్యార్థులు మరింత మెరుగ్గా చదివి సమాజానికి ఉపయోగపడుతూ దేశానికి, రాష్ట్రానికి గర్వకారణంగా నిలుస్తారని ఆయన పేర్కొన్నారు.వంజరి విద్యార్థులు ఇదే స్ఫూర్తితో మరిన్ని పోటీ పరీక్షల్లో నెగ్గి జీవితంలో డాక్టర్లుగా, ఇంజనీర్, శాస్త్రావేత్తలుగా దేశానికి సేవచేయాలనీ బొమ్మెల శంకర్ ఆకాంక్షించారు.అనంతరం నగదు పురస్కారాలను అందుకొన్న 14 మంది విద్యార్థినిలను నాయకులు శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈసందర్భంగా నగదు ప్రోత్సాహకాలు అందుకున్న విద్యార్థినిలు వారి తల్లిదండ్రులు తెలంగాణ వంజరి సంఘం అధ్యక్షులు కాలేరు నరేందర్, ప్రధాన కార్యదర్శి కంధారి వెంకటేశం, కోశాధికారి కాలేరు అమరేందర్ మరియు రాష్ట్ర, జిల్లా సంఘాల కార్యవర్గమునకు ధన్యవాదములు తెలిపారు. ఈకార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర వంజరి సంఘం డైరెక్టర్ లు ఆరె శంకర్, ముస్కరి తుకారాం, జిల్లా నాయకులు నవాతు రాజేందర్, లవంగ సాగర్, నల్లా వెంకటేశ్వర్లు వివిధ మండలాల నుండి వచ్చిన విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## దుర్గామాత పూజలో పాల్గొన్న డిసిసి ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి

వలిగొండ ప్రజా స్వేచ్ఛ

యాదాద్రి యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని. ఆరూరు గ్రామంలో దుర్గామాత నవరాత్రి ఉత్సవాలలో భాగంగా. మాటూరి మొగులయ్య. కుటుంబ సభ్యులు పాల్గొని. ప్రత్యేకంగా పూజలు నిర్వహించినారు. ఈ కార్యక్రమానికి చీఫ్ గెస్ట్ గా యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి ఈ పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. వాకిటి అనంతరెడ్డి. డీజే సౌండ్ బాక్స్ లకు. 20000 రూపాయలు డొనేట్ చేసినారు. కమిటీ సభ్యులు పాల్గొని శాలువాతో సన్మానం చేసినారు. అన్నదాన కార్యక్రమం నరేష్ యాదవ్. శ్రీకాంత్ గౌడ్. వెంకటేష్ గౌడ్ . ఏర్పాటు చేసినారు. ఈ కార్యక్రమంలో బుర్ర నరసింహా. బండారు నరసింహారెడ్డి . జక్కిడి నర్సిరెడ్డి . సుక్కా ముత్యాలు. కరుణాకర్ తుమ్మల సంతోష్. నరేష్ రెబ్బ సత్తయ్య అంజయ్య మరి ముత్యాలు కొప్పుల బాలరాజు. కే నరేష్ చిలకమర్రి శ్రీనివాస్ చారి నరేష్





# రంగశాయిపేటలో "రావణవధ" కు ఏర్పాట్లు పూర్తి



ప్రజా స్వేచ్ఛ/హన్మకొండ ప్రతినిధి

విజయదశమి పండుగ శనివారం రోజున సాయంత్రం రంగశాయిపేటలోని మహంకాళి గుడి ఆవరణలో నిర్వహించే రావణవధ కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని దసరా ఉత్సవ సమితి అధ్యక్షులు "గుండు పూర్ణచందర్" అన్నారు.గురువారం రోజున మహంకాళి గుడి ఆవరణలో రావణవద కార్యక్రమానికి సంబంధించిన "కరపత్రాలను" ఉత్సవ సమితి ప్రతినిధులు ఆవిష్కరించినారు. ఈ సందర్భంగా దసరా ఉత్సవ సమితి అధ్యక్షులు గుండు పూర్ణచందర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం నిర్వహించే విధంగానే ఈ సంవత్సరం విజయ దశమి పండుగ శనివారం రోజున సాయంత్రం 7:30 నిమిషములకు రావణవధ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. 36 ఫీట్ల రావణ ప్రతిమను ఏర్పాటు చేస్తున్నామని అదేవిధంగా మిరిమిట్లు గొలిపే బాలసంచాలతో పాటు సంస్కృతిక, ఆర్కెస్ట్రా ప్రోగ్రాంలను కూడా ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖామాత్యులు కొండ సురేఖ మురళీధర్ రావు, విశిష్ట అతిథిగా గ్రేటర్ వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి,గౌరవ అతిథులుగా వరంగల్ పార్లమెంటు సభ్యులు డాక్టర్ కడియం కావ్య,శాసనమండలి సభ్యులు బసవరాజు సారయ్య,ప్రత్యేక అతిథులుగా జగిత్యాల జిల్లా సీనియర్ సివిల్ జడ్జి కంచప్రసాద్,42వ డివిజన్ కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్,41వ డివిజన్ కార్పొరేటర్ పోశాల పద్మ స్వామి,మాజీ కార్పొరేటర్ కేడల పద్మ జనార్ధన్,సీనియర్ పాత్రికేయులు శంకేసి శంకర్ రావు లు విచ్చేస్తున్నారని తెలిపారు. ఉత్సవసమితి ప్రధాన కార్యదర్శి దామెరకొండ కరుణాకర్ మాట్లాడుతూ దసరా పండుగ రోజున సాయంత్రం 6:30 నిమిషాలకు మా ఉత్సవ సమితి ప్రతినిధులచే ముందుగా శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఊరేగింపుగా మహంకాళి మైదానానికి చేరుకుంటారని అన్నారు.అనంతరం అతిధులచే రావణ వధ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. అత్యంత వైభవంగా నిర్వహించే ఈ రావణవద కార్యక్రమానికి రంగశాయిపేట, శంభునిపేట ప్రాంతాలతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల నుండి, అన్ని కాలనీల నుండి మహిళలు, ప్రజలంతా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో ఉత్సవ సమితి ప్రతినిధులు ముత్తినేని రామమూర్తి,కొక్కొండ భాస్కర్,పరికిపండ్ల రాజేశ్వర్ రావు, బివి రామకృష్ణ ప్రసాద్, మండల లక్ష్మయ్య,కంచ రమేష్, బజ్జూరి వీరేశం,పాకాల మనోహర్, పస్తం బిక్షపతి,కత్తెరపల్లి వేణు, ఏలుగు అశోక్,పూసల కిరణ్, గుండు నవీన్ కుమార్,దేవునూరి వెంకటేశ్వర్లు,ఆడెపు రఘు, కన్నెబోయిన కుమార్,ఇట్టబోయిన ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

## నూకల నరేష్ రెడ్డి మృతి జిల్లా ప్రజలకు తీరని లోటు

**-విశ్వనాధ్ జినుక**

ప్రజా స్వేచ్ఛ/ ప్రతినిధి



కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నూకల నరేష్ రెడ్డి మరణించడం మహబూబాబాద్ జిల్లా ప్రజలకు తీరని లోటని అన్నారు మరిపెడ బంగ్లా యూత్ నాయకులు జినుక విశ్వనాధ్.శుక్రవారం నూకల నరేష్ రెడ్డి స్వస్థలమైన మరిపెడ మండలం, పురుషోత్తమగూడెంలోని ఏరువాక వ్యవసాయ క్షేత్రంలో నూకల నరేష్ రెడ్డి చిత్రపటానికి పుష్పాంజలు ఘటించి నివాళులర్పించారు. అనంతరం వారి కుమారుడు నూకల అభినవ్ రెడ్డిని పరామర్శించారు.ఈ సందర్భంగా విశ్వనాధ్ మాట్లాడుతూ. రాజకీయాల్లో గెలుపు ఓటమిలు ఏ విధంగా ఉన్నప్పటికీ రాజకీయ చాణిక్యుడిగా నూకల నరేష్ రెడ్డి పేరు సంపాదించుకున్నారు అని అన్నారు 40 సంవత్సరాల సుదీర్ఘ రాజకీయా అనుభవం కలిగిన నాయకుడిగా యువతను రాజకీయల్లోకి ప్రోత్సహించడంలో ప్రముఖ పాత్ర పోషించారన్నారు. చదువు,క్రీడల పట్ల ఆసక్తి కనపరిచే యువతకు నూకల ఆపన్నహస్తం అందించేవాడు అని ఇందులో భాగంగా స్నేహ యూత్‌ని స్థాపించి సేవా కార్యక్రమాలు కొనసాగించారు అని గుర్తు చేసారు...నూకల నరేష్ రెడ్డి భౌతికంగా మన నుండి దూరమైన వారి జ్ఞాపకాలు జిల్లా ప్రజల గుండెల్లో పదిలంగా ఉంటాయని అన్నారు.యూత్ నాయకులు జినుక విశ్వనాధ్ తో పాటు నాగరాజు, దేవిలాల్ తదితరులు ఉన్నారు.

## దసరా పండుగ ప్రతీ ఒక్కరి జీవితాల్లో వెలుగులు నింపి విజయాలు చేకూర్చాలి.

**-మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్**



ప్రజా స్వేచ్ఛ/మిర్యాలగూడ ప్రతినిధి

మిర్యాలగూడ దసరా పండుగను పురస్కరించుకొని మున్సిపల్ చైర్మన్ ప్రజలకు దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఊరూ, వాడా, చిన్నా,పెద్ద తేడా లేకుండా తొమ్మిది రోజుల పాటు ప్రకృతిలో లభించే వివిధ రకాల పూలతో బతుకమ్మలు పేర్చి బతుకమ్మ పాటలకు కోలాటాలు, నృత్యాలతో ఎంతో సందడి చేశారని అన్నారు.విజయానికి ప్రతీకగా జరుపుకునే దసరా పండుగను ప్రజలు ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని, ఈ దసరా పండుగ మిర్యాలగూడ ప్రజలందరి జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని ఆయన ఆకాంక్షించారు. పట్టణంలో చేపట్టిన అన్ని కార్యక్రమాలు విజయవంతం కావాలని, అభివృద్ధిలో మన మిర్యాలగూడ ఆదర్శంగా నిలవాలని, అమ్మవారిని ప్రత్యేకంగా వేడుకున్నట్లు భార్గవ్ పేర్కొన్నారు.

# మహిషాసురమర్ధిని గా భద్రకాళి అమ్మవారు

ప్రజా స్వేచ్ఛ/హన్మకొండ ప్రతినిధి



వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ది గాంచిన శ్రీ భద్రకాళి దేవస్థానంలో శ్రీ భద్రకాళి దేవి శరన్నవరాత్ర మహోత్సవములు తొమ్మిదవ రోజుకు చేరుకున్నాయి. తొమ్మిదవ రోజు కార్యక్రమాలలో భాగంగా ఉదయం గంటలు 04-00లకు అర్చకులు నిత్యాహ్నికం నిర్వర్తించిన పిమ్మట అర్చకులు అమ్మవారిని మహిషాసురమర్ధిని గా అలంకరించి పూజారాధనలు జరిపారు.వరాహ పురాణాన్ని అనుసరించి సిద్దిధాత్రి దుర్గక్రమంలో భోధయనోక్త నవరాత్ర కల్పాన్ననుసరించి శుంభహా దుర్గా క్రమంలోను అమ్మవారికి పూజారాధనలు జరిపారు. ఉదయం అమ్మవారికి చతురస్త సేవ,సాయంకాలం సర్వభూపాల వాహన సేవ లు అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు.అమ్మవారిని మేనా ఎక్కించి అట్టి మేనాను బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులు మోస్తూ అమ్మవారిని సేవిస్తూంటారు.తద్వారా ఇట్టి సేవను దర్శించడం వల్ల సత్సంతానం, అధికారం, విద్యా, తెలివితేటలు సమకూరుతాయి. సర్వభూపాల వాహన సేవలో అమ్మవారిని వేంచేపు చేసి అష్టదిక్పాలకులు మోస్తూ అమ్మవారిని సేవిస్తారు.ఈ సేవను దర్శించడం వల్ల సర్వతోముఖవిజయ ప్రాప్తి కలుగుతుంది. మధ్యాహ్నం గంటలు 03-00లకు నవరాత్ర మహోత్సవాల పూర్ణాహుతి జరిగింది. పూర్ణాహుతి కార్యక్రమంలో అనేకమంధి భక్తులు పాల్గొన్నారు.నేటి (శనివారం) ఉదయం అమ్మవారికి సామ్రాజ్య పట్టాభిషేకం, చక్రస్నానం అనంతరం ధ్వజారోహణం తదుపరి తెప్పోత్సవం నిర్వహించబడతాయి. అమ్మవారు నౌకాయానం చేస్తూ జరుపుకొనే జలక్రీడోత్సవ విధిని తెప్పోత్సవం అంటారు. తెప్పోత్సవాన్ని జరుపుకొని తిరిగి వస్తున్న అమ్మవారిని దర్శించడం వల్ల ముక్తి వస్తుందని శాస్త్రాలు చెబుతున్నాయి.ఈ రోజు కార్యక్రమాలకు దాతలుగా వరంగల్ పశ్చిమ మాజీ శాసన సభ్యులు దాస్యం వినయ్ భాస్కర్ - రేవతి దంపతులు, పింగిలి సంపత్ రెడ్డి- సునీత దంపతులు, నాగపూరి అశోక్ కుమార్- సరిత దంపతులు,తిక్కవరపు కేశవ రెడ్డి - మంజుల దంపతులు,అభిరామ్ రెడ్డి,సింధూర, కటకం సత్యనారాయణ - రంగమణి దంపతులు,కటకం సాయినీలేష్, కీర్తిశ్రీ దంపతులు,రంగయ్య తదితరులు ఉభయ దాతలుగా వ్యవహరించారు. ఉబయ దాతలకు పూజానంతరం అమ్మవారి శేషవస్త్రములు బహుకరించి ప్రసాదములు ఆందజేశారు. ఈ రోజు అమ్మవారిని దర్శించుకున్న ప్రముఖులలో ఆమేయ్ కుమార్ ఐ ఎ ఎస్ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. అనంతరం సాయంకాలం ఏర్పాటు చేసిన సంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఎంతో అలరించాయి.

## ఉద్యమకారుల ఫోరమ్ వరంగల్ జిల్లా

**-ఉపాధ్యక్షులుగా మల్లాడి వీరారెడ్డి.**



ప్రజా స్వేచ్ఛ / నర్సంపేట ఆర్సీ :-

తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులుగా అమీనాబాద్ గ్రామానికి చెందిన మల్లాడి వీరారెడ్డి. ఏకగ్రీవంగా నియమితులైనారు. ఈ మేరకు ఉద్యమకారుల ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్. శుక్రవారం నియామకాపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మల్లాడి వీరారెడ్డి. మాట్లాడుతూ ఉద్యమకారుల ఆత్మగౌరవం, సంక్షేమానికి తనవంతు కృషి చేస్తానన్నారు. మొదట ఉద్యమకారుల ఫోరమ్ వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులుగా చేశాను. ఫోరమ్ నా సేవలను గుర్తించి మళ్లీ రెండవసారి ఏకగ్రీవంగా ఉద్యమకారుల ఫోరమ్ వరంగల్ జిల్లా ఉపాధ్యక్షుడిగా ఎంపిక చేసినందుకు రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ కు తమ తోటి ఉద్యమకారులకు కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లాలోని పలువురు ఉద్యమకారులు మల్లాడి వీరారెడ్డిని అభినందించారు.

## యువ నేతాజీ ఫౌండేషన్ ఆధ్వర్యం లో 351వ రోజు అన్నదాన కార్యక్రమం.

ప్రజా స్వేచ్ఛ /హన్మకొండ ప్రతినిధి




యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ వారి ఆధ్వర్యంలో రాంనగర్, హనుమకొండ జిల్లాకు చెందిన వరంగల్ పోలీస్ కమిషనరేట్ లో సిటీ గార్డు లో పోలీస్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున "చిలుక పార్ధ సారథి " పుట్టినరోజు సందర్భంగా చిలుక పార్ధ సారథి - అనూష రాణి దంపతుల సహకారంతో స్వయంకృషి మహిళా సొసైటీ వృద్ధాశ్రమం ములుగు రోడ్డు,హనుమకొండ లో ఉన్న వృద్ధులకు 351వ రోజు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో చిలుక పార్ధ సారథి - అనూష రాణి,చిలుక చార్విక సారథి,బొట్టు వేణు,ముస్కు కిరణ్,గుండేటి రాంబాబు,యం బెల్సన్,అంతడుపుల వేణు,చిలువేరు మహేందర్ యాదవ్,చెవిటి సురేష్,ఆకుల నాగరాజు,ఎర్ర సురేష్,రాయపురం రంజిత్,పెరుమండ్ల నరేష్,గుగులోత్ సంతోష్,ఆడేపు నరేష్,దొంతి నాగేంద్ర,యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ అధ్యక్షులు కొత్తకొండ అరుణ్ కుమార్,వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు ( స్విమ్మర్ రాజు ),కానిస్టేబుల్ బొట్టు కమలాకర్,కోలా రాజేష్,ప్రభుత్వ ఉపాధ్యాయుడు గజ్జెల సుమన్, అలువల పృథ్వీ,ఉప్పరపల్లి రాజ్ కుమార్,మునిగాల రాంప్రసాద్, సృజన,జ్యోతి,భావన,బిటుకూరి యాకయ్య,పాలకుర్తి విష్ణు,ఎస్.కె ముస్తఫా,లీగల్ అడ్వైజర్ రాచకట్ల కృష్ణ ( హైకోర్ట్ అడ్వకేట్ ),ఊరటి రవికుమార్ , యాద రవికుమార్,చెలిమల్ల అశోక్ కుమార్,తూనం రాము, సి.ఐ.ఎస్.ఎఫ్ కానిస్టేబుల్ వైనాల రమేష్,మోడెం రాజశేఖర్ గౌడ్, నాగవెళ్ళి కార్తిక్ లు పాల్గొనడం జరిగింది.

## ప్రకృతిని ఆరాధించే పండుగ బతుకమ్మ పండుగ





ప్రజా స్వేచ్ఛ ప్రతినిధి,కే సముద్రం:

సద్దుల బతుకమ్మ సందర్భంగా వర్షంనికి ఎలాంటి ఆటంకం రాకుండా సొంత డబ్బులతో 40 మీటర్ లతో బల్లలతో చెరువు కట్టకి కేసముద్రం మండలంలో ధన్నసరి మాజీ సర్పంచ్ & సింగిల్ విండో డైరెక్టర్ కొండ్రెడ్డి శ్రీవాణి రవీందర్ రెడ్డి దంపతులు దారి ఏర్పాటుకు కృషి చేశారు. అనంతరం రవీందర్ రెడ్డి మాట్లాడుతూ అమ్మాయిలను బతకనీయండి..చదవనీయండి.. ఎదగనీయండి అని పిలుపునిచ్చారు.అలాగే సద్దుల బతుకమ్మ పూలను పూజించి ప్రకృతిని,ఆరాధించి పసుపు ముద్దను,చేసి నిండు మనస్సుతో గౌరమ్మను కొలిచే నిండైన వేడుక మన బతుకమ్మ అని అన్నారు.బతుకమ్మ అంటే బతుకునిచ్చే పండుగ అని,ఆడబిడ్డలను అన్నిరంగాల్లో ముందుకు తీసుకురావాలని బతుకమ్మను,చెరువులను భవిష్యత్ తరాలకు అందిద్దాం..తద్వారా ఆడపిల్ల ఆత్మగౌరవాన్ని కాపాడుదాం" అని అన్నారు.ప్రారంభంలో వర్షం వచ్చినా కూడా బల్లలతో చెరువు కట్టకి దారి ఏర్పాటు చేసిన సందర్భంగా ఎలాంటి ఆటంకం లేకుండా వర్షం తగ్గిన వెంటనే అధిక సంఖ్యలో ఆడపడుచులు సద్దుల బతుకమ్మ లతో వచ్చి గౌరమ్మ ను సాగనంపారు అన్ని తెలిపారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజలు కొండ్రెడ్డి శ్రీవాణి రవీందర్ రెడ్డి దంపతులను అభినందించారు.

# సర్పంచ్ ఎన్నికలపై సీఎం రేవంత్ కీలక ప్రకటన..!!



ప్రజా స్వేచ్ఛ
Sarpanch Elections : తెలంగాణలో స్థానిక సంస్థల ఎప్పుడు జరుగుతాయనే చర్చకు తెర దింపారు సీఎం రేవంత్ రెడ్డి. ఎన్నికల్లో చెప్పినట్టుగా కులగణన, ఎస్సీ వర్గీకరణ తర్వాత స్థానిక సంస్థల ఎన్నికలకు నోటిఫికేషన్ ఇస్తామని సీఎం రేవంత్ ఇటీవల ప్రకటన చేశారు. ఇందుకోసం ఏకసభ్య న్యాయ కమిషన్ పేరుతో ఒక కమిటీ కూడా ఏర్పాటు చేశారు. ఈ కమిటీ 60 రోజుల్లోగా నివేదిక ఇవ్వాలని అధికారులకు సీఎం ఆదేశాలు ఇచ్చారు. కాగా మరో రెండు నెలల్లో తెలంగాణలో సర్పంచ్ ఎన్నికలకు నోటిఫికేషన్ వెలువడే అవకాశం ఉంది.

**ఉద్యోగ నోటిఫిషన్లకు బ్రేక్...**

ఇటీవల బీసీ కులగణన అంశాలపై మంత్రివర్గ ఉప సంఘం సభ్యులతో సమావేశమైన సీఎం రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. 2011 తర్వాత జన గణన జరగని కారణం గా 2011 జనాభా లెక్కల ప్రాతిపదికగా అధ్యయనం జరగాలని అన్నారు. క్షేత్రస్థాయి విజ్ఞాపనలు, ఫిర్యాదుల కోసం కమిషన్ జిల్లాల్లో పర్యటించాలని చెప్పారు. ఏకసభ్య న్యాయ కమిషన్ నివేదిక సమర్పించిన తర్వాత కొత్త ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వాలని అన్నారు. తెలంగాణలో బీసీ సామాజిక, ఆర్థిక, కుల సర్వే ప్రక్రియను తక్షణమే ప్రారంభించాలని అన్నారు. బీసీ కమిషన్కు తక్షణం అవసరమైన యంత్రాంగం సమకూర్చాలని అన్నారు. 60 రోజుల్లోగా సామాజిక, ఆర్థిక సర్వే పూర్తి చేసి డిసెంబరు 9 లోపు నివేదిక సమర్పించాలని చెప్పారు. ఈ సర్వే పూర్తయితే వెంటనే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలని అన్నారు.

**-తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు ఒక ప్రకటనలో**



తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

## బతుకమ్మ వేడుకలలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే



ప్రజా స్వేచ్ఛ ఆర్మూర్
మండలం లోని రాంపూర్ గ్రామం మాజీ సర్పంచ్ బంటు దయానంద్ ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి ఐదవ సంవత్సరం బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీఎమ్మెల్యే జీవన్ రెడ్డి, రాజేశ్వర్ రెడ్డి, మాజీ సర్పంచులు పాల్గొన్నారు. బతుకమ్మ వేడుకలు గ్రామ మహిళలు వివిధ రకాల పూలతో బతుకమ్మలను పేర్చి, తీసుకొచ్చి ప్రధాన కూడలిలో బతుకమ్మ పాటలతో ఆడిపాడారు. బతుకమ్మలతో ఊరేగింపుగా వెళ్లి గ్రామ శివారులోని చెరువుల్లో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ మహిళలు పెద్దలు చిన్నలు, గ్రామ విడిసి పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## దేవి నవరాత్రి ఉంత్సవాలో పాల్గొన్న శ్రీరాములు అందెల



రంగారెడ్డి జిల్లా , అక్టోబర్ 11: ప్రజా స్వేచ్ఛ
కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జ్ అందెల శ్రీరాముల యాదవ్ సందర్శించి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీరాములు యాదవ్ మాట్లాడుతూ ఆ అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని కోరుకుంటూ రాష్ట్ర ప్రజలందరికీ ముందుగా విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బడంగ్ పేట్ కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు చెరుకుపల్లి వెంకట్ రెడ్డి , కార్పొరేషన్ సభ్యత్వ నమోదు కన్వీనర్, బడంగ్ పేట్ మాజీ సర్పంచ్ నడికుడ యాదగిరి , రంగారెడ్డి జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు గుర్రం మల్లారెడ్డి , స్థానిక కార్పొరేటర్లు బంగారు అనిత ప్రభాకర్ , గౌర రమాదేవి శ్రీనివాస్ , బీజేవైఎం అధ్యక్షులు రాళ్లగూడెం రామకృష్ణారెడ్డి, బిజెపి నాయకులు దొడ్డి మల్లికార్జున్ కుంటి భాస్కర్, ఈశ్వర్, సురేష్, బీజేవైఎం నాయకులు బంగారు రాహుల్, అంకంగారి శ్రీనివాస్ గౌడ్, పవన్ కుమార్, గట్టు బాలకృష్ణ, గౌర కిషోర్, గట్టు మహిపాల్, సూర్నగంటి విజయ్, కుమార్, గుడ్ల మల్లికార్జున, సుధాకర్, మూర్తి, ఉదయ్, సోను, బాబు, దేవేందర్, రవికుమార్, గోపాల్, సుభాష్, ప్రవీణ్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## జయప్రకాష్ నారాయణ జయంతి వేడుకలు..



ప్రజా స్వేచ్ఛ భువనగిరి కలెక్టరేట్
లోకా నాయక్ జయప్రకాష్ నారాయణ జయంతి వేడుకలను ములాయం సింగ్ యాదవ్ యూత్ బ్రిగేడు ఆధ్వర్యంలో భువనగిరి జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ములాయం సింగ్ యాదవ్ యూత్ బి గ్రేడ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మేకల బాలు యాదవ్ మాట్లాడుతూ.. జయప్రకాష్ నారాయణ ను ఆదర్శంగా తీసుకొని యువత ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రో సింహాద్రి , ప్రో వెంకట రాజయ్య, శ్రీనివాస్, డాక్టర్ జీవన్, ప్రవీణ్ పాల్గొన్నారు.

## మామిడిపల్లిలో నూతన స్వాగత తోరణం ప్రారంభం

ప్రజా స్వేచ్ఛ ఆర్మూర్
మున్సిపల్ పరిధిలోని మామిడిపల్లిలో శుక్రవారం గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన స్వాగత తోరణాన్ని ప్రారంభించినారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్లు సంగీత రవి గౌడ్, కవిత కాశీరాం, ఆకుల రాము, వీడిసి సభ్యులు ద్యావల్ల రవి, లక్ష్మణ్, శ్రీనివాస్, సాజిత్, రాజన్న, చిన్నారెడ్డి, లక్కారం నరేష్, సుధా సీడ్ చిన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టిన సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్:అక్టోబర్ 11 ప్రజా స్వేచ్ఛ
తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల నిర్మాణానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈరోజు శ్రీకారం చుట్టారు. పేద విద్యార్థులకు అంత ర్జాతీయ స్థాయి నాణ్యతతో కూడిన విద్యను అందిం చాలన్న లక్ష్యంతో సమీకృత గురుకులాల నిర్మాణానికి తెలంగాణ ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. తొలిద శలో 28 నియోజకవర్గాల్లో యంగ్ ఇండియా ఇంటిగ్రే టెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ను తీసుకురావాలని సీఎం రేవంత్ నిర్ణయించారు. ప్రస్తుతం ఉన్న గురుకు లాలను కొనసాగిస్తూనే.. అత్యాధునిక వసతులతో సమీకృత భవనాలను నిర్మించే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది. దీనిలో భాగంగా కొడంగల్, మధిర, హుస్నాబాద్, నల్లగొండ, హుజూర్‌నగర్, మంథని, ములుగు, పాలేరు, ఖమ్మం, వరంగల్, కొల్లాపూర్, అందోల్, నియోజకవర్గంలో పాటు. చాంద్రాయణగుట్ట, మంచిర్యాల, భూపాలపల్లి, అచ్చంపేట, స్టేషన్ ఘన్‌పూర్, తుంగతుర్తి, మునుగోడు, చెన్నూరు, షాద్‌నగర్, జడ్చర్ల, పరకాల, నారాయణఖేడ్, దేవరకద్ర, నాగర్‌కర్నూలు, మానకొండూరు, నర్సంపేటలో సమీకృత భవనాలను నిర్మించనుంది. ఇక ఈ 28 ప్రాంతాల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సహా పలువురు మంత్రులు, ప్రజా ప్రతినిధులు శుక్రవారం భవన నిర్మాణాలకు భూమి పూజ చేశారు. షాద్‌నగర్ నియోజక వర్గంలోని కొందుర్గులో ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణానికి సీఎం రేవంత్ రెడ్డి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా



ఆయన మాట్లాడుతూ.. గత ప్రభు త్వం 10 సంవత్సరాల్లో రాష్ట్ర ప్రజలకు చేసింది ఏమిలేదని విమర్శించారు. పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు 10,006 పోస్టులు డీఎస్సీ ద్వారా ఇచ్చామని చెప్పారు. ఉపాధ్యాయుల బదిలీలతో పాటు ఉద్యోగ ఉన్నతి ఇందిరమ్మ ప్రభుత్వం కల్పించిందని, గత ప్రభుత్వం అనేక స్కూల్స్ పెట్టిందే తప్ప పక్క వసతి కల్పించడంలో విఫల మైందని ఆరోపించారు.

**-తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు ఒక ప్రకటనలో తెలిపారు**



తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

# తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీకి చెందిన చట్ట విభాగం TPCC కి సమాచారం





ప్రజా స్వేచ్ఛ
అభిషేక్ మనూ సింగ్వి జీని సత్కరించడానికి జరిగిన విజయవంతమైన కార్యక్రమానికి హాజరైన చట్ట విభాగం, TPCC లోని అందరికి హృదయపూర్వక ధన్యవాదాలు. ఆయన ప్రఖ్యాత రాజ్యసభ సభ్యుడు, భారతీయ కాంగ్రెస్ పార్టీకి చెందిన చట్ట విభాగం (చట్టం, మానవ హక్కులు మరియు RTI X□K చైర్మన్ మరియు భారత అత్యున్నత న్యాయస్థానంలో సీనియర్ న్యాయవాది. పొన్నం అశోక్ గౌడ్ గారు, చట్ట విభాగం చైర్మన్, నేతృత్వంలో మీ ఉనికి ఈ కార్యక్రమాన్ని ఒక గొప్ప విజయంగా మార్చింది. మీ కట్టుబాటు మరియు మద్దతుకు కృతజ్ఞతలు.సాదర నమస్సులతో, మోమిన్ రోషన్ జమీర్ న్యాయవాది, రాష్ట్ర సంయుక్త సమన్వయకుడు, చట్ట విభాగం (చట్టం, మానవ హక్కులు మరియు శాఖ) తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ టీపీసీసీ లీగల్, మానవ హక్కులు మరియు సమాచార హక్కు శాఖ ఆధ్వర్యంలో రాజ్యసభ సభ్యులు,సుప్రీం కోర్ట్ న్యాయవాది,కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ జాతీయ చైర్మన్ అభిషేక్ మను సింగ్వి గారి కి ఘనంగా సన్మానం టీపీసీసీ లీగల్, మానవ హక్కులు మరియు సమాచార శాఖ చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్ గారి ఆధ్వర్యంలో టూరిస్ట్ ప్లాజా, బేగంపేట్ లో రాజ్యసభ సభ్యులు,ఏఐసీసీ లీగల్ సెల్ చైర్మన్ అభిషేక్ సింగ్వీ గారిని లీగల్ సెల్ సభ్యులు సన్మాన సభ ఏర్పాటు చేశారు టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ మ్యానిఫెస్టోలో పొందుపరిచిన హామీలను అమలు చేస్తామని,లీగల్ సభ్యులు పార్టీకీ సమయం కేటాయించి పార్టీ అభివృద్ధి కి తోడ్పాటు అందించాలన్నారు. జాతీయ కార్యదర్శి మధుయాష్కీగౌడ్ మాట్లాడుతూ న్యాయవాదుల సంక్షేమం కోసం న్యాయవాదుల రక్షణకు ప్రత్యేక చట్టాన్ని తీసుకువస్తాం, యువ న్యాయవాదులకు ప్రత్యేక అకాడమీ ద్వారా శిక్షణ ఇప్పిస్తామని అన్నారు. రాజ్యసభ సభ్యులు, సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింగ్వీ



తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

మాట్లాడుతూ బార్ కౌన్సిల్ కు ప్రభుత్వం ప్రతి సంవత్సరం రూ. 100 కోట్ల కేటాయింపు, మరియు లుగా అవకాశాలు కల్పిస్తాం,లీగల్ సెల్ న్యాయవాదులకు సంక్షేమం కోసం అండగా ఉంటుందన్నారు ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్లు నిమ్మని శేఖర్ రావు,దేవా,తిరుపతి వర్మ,సంజయ్,కన్వీనర్లు ముద్దాసిర్ అహ్మద్, కనకం రమేష్,కూనూరు రంజిత్,పిల్లి కార్తీక్,గునిగంటి శ్రీనివాస్,దయన్ శ్రీనివాస్,పోషిని రవీందర్,ఏ, ముకుందరావ్,సిద్ధం యుగంధర్, రమణ,సురేష్,హరిహర కుమార్, అమృత్ రావు, రమేష్,మహేందర్,అరుణ్,అనిల్ పెద్ద సంఖ్యలో న్యాయవాదులు పాల్గొన్నారు.

**-తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు ఒక ప్రకటనలో తెలిపారు**

# జై చేర్యాల జై జై చేర్యాల?

**-సాధిద్దాం చేర్యాల ను రెవెన్యూ డివిజన్ గా.....????**
**-ప్రియమైన చేర్యాల,మద్దూరు,కొమురవెల్లి,**
**దూల్మిట్ట....మట్టి బిడ్డలకు నమస్కరించి..??????**

ప్రజా స్వేచ్ఛ

మన చేర్యాల గతంలో ఎంతో వైభవంగా ఉమ్మడి వరంగల్ జిల్లాలో పేరుగాంచిన చరిత్ర గలిగిన ప్రాంతంగా ఉండేది కానీ గత 20 సంవత్సరాల నుండి చేర్యాల ప్రాంతం అన్ని రకాలుగా తన ఉనికిని కోల్పోతుంది దీనికి కారణం మన ప్రాంతం నుండి ఎన్నిక కాబడి కనీసం ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలనే ఆకాంక్షాలేని అసమర్ధ నాయకుల వల్లనే ముమ్మాటికి ఇది నిజం.

గతంలో తెలంగాణ ఉద్యమానికి ఆయు పట్టుగా ఉన్న చేర్యాల నియోజకవర్గాన్ని మనం కోల్పోయాం. అదేవిధంగా ఉమ్మడి వరంగల్ జిల్లా నుండి జిల్లాల బై ఫర్ కేషన్ ద్వారా సిద్ధిపేట జిల్లాలో చేర్చిన తర్వాత ఇక్కడి ప్రాంతం ప్రజలు రెవెన్యూ డివిజన్ ఉద్యమాన్ని భుజాన ఎత్తుకున్నారు దాంట్లో జేఏసీగా అందరం అన్ని రాజకీయ పక్షాలు కలిసి ఉద్యమాన్ని ముందుకు నడిపాయి కానీ గత ప్రభుత్వం హామీ ఇచ్చిందే తప్ప ఇక్కడ ప్రాంత ప్రజల మనోభావాలను గౌరవించి రెవెన్యూ డివిజన్ ప్రకటించలేకపోయింది.అదేవిధంగా ఇప్పుడు ఏర్పాటైన ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం చేర్యాలను రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ఏర్పాటు చేయాలని నియోజకవర్గాన్ని పునరుద్ధరించాలని ఇక్కడి ప్రజలు కోరుకుంటూన్నారు అదే లక్ష్యంతో గత ఏడు సంవత్సరాలుగా అనేక దఫాలుగా జేఏసీగా ఏర్పడి ఉద్యమాలను



ఉధృతం చేసి ఎన్నికల ముందు అయినా ఈ ప్రాంతం రెవెన్యూ డివిజన్ గా ప్రకటించబడుతుందని ఆశించాం ఎన్నికలు ముగిసి 10 నెలలు కావస్తున్న ఈ ప్రభుత్వం చేర్యాలపై ఎలాంటి స్పష్టత ఇవ్వలేదు కాబట్టి మరో ఉద్యమానికి మనమంతా సిద్ధం కావలసిన అవసరం ఎంతైనా ఉంది అందరం కలిసికట్టుగా చేర్యాలను రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ఏర్పాటు చేసే విధంగా ఉద్యమాన్ని కొనసాగించాల్సిన అవసరం ఉంది దీనికి అధికార పార్టీ నాయకులు ప్రతిపక్ష పార్టీ నాయకులు ఈ ప్రాంత మట్టి మీద పుట్టిన ప్రతి బిడ్డ ఈ ఉద్యమంలో కలిసి రావాలని కోరుతున్నాం ఇప్పుడు కాకపోతే ఇంకెప్పుడు మన ప్రాంతం అన్ని విధాలుగా అభివృద్ధి అవుతుంది...???

-ఇప్పుడు కాకపోతే ఇంకెప్పుడు చేర్యాల నియోజకవర్గంగా ఏర్పాటు అవుతుంది..??? -ఇప్పుడు కాకపోతే ఇంకెప్పుడు చేర్యాల రెవెన్యూ డివిజన్ గా ఏర్పాటు అవుతుంది..??? -ఇప్పుడు కాకపోతే ఇంకెప్పుడు ఈ నాలుగు మండలాల్లో పుట్టిన బిడ్డలు ఎమ్మెల్యేలు ఎంపీలుగా అవుతారు..???? ఒకసారి ఆలోచించండి..? మహాకవి శ్రీశ్రీ అన్నట్టు పదండి ముందుకు పదండి తోచుకు పోదాం పోదాం పైపైకి. అనే పదం మన ప్రాంత బిడ్డలకు ఇప్పుడు అవసరం.. తెలంగాణ ఉద్యమంలో ప్రతి పల్లె నుండి ప్రతి ఇంటి నుండి ఉద్యమంలో కలిసికట్టుగా ఏ విధంగానైతే వచ్చామో అదేవిధంగా మన ప్రాంతాన్ని కాపాడుకోవడం కోసం భావితరాలకు ఈ ప్రాంత ఉద్యమాన్ని అందించడం కోసం కలసికట్టుగా ఉద్యమంలో ప్రయాణిద్దాం అనుకున్న లక్ష్యాన్ని సాధిద్దాం.. ప్రతి ఒక్కరు, ప్రతి బిడ్డ, ప్రతి రాజకీయ నాయకుడు. ఈ మట్టి తల్లి రుణం తీర్చుకునే అవకాశం మళ్లీ రాదు..!!! చేర్యాల రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేసే ఉద్యమాన్ని బలోపేతం కోసం కలిసికట్టుగా వస్తారని ఆశిస్తున్నాం.

ఇట్లు. మీ...... నరేష్ రామగల్ల MA.LLB CPI సిద్దిపేట జిల్లా కౌన్సిల్ సభ్యులు.. చేర్యాల రెవెన్యూ డివిజన్ జేఏసీ ఉద్యమ నాయకులు.(చేర్యాల)

# ఘనంగా నవరాత్రి ఉత్సవాలు

ప్రజా స్వేచ్ఛ

బైరమల్ గూడా సీతారాం నగర్ కాలనీ శ్రీ బజరంగ్ యూత్ అసోసియేషన్ లో బ్రహ్మశ్రీ వేదపండితులు ప్రధాన అర్చకులు శ్రీ శ్రీ శ్రీ శ్రీనాథ్ శర్మ పండితులు గురు స్వామి గారి ఆధ్వర్యంలో శుక్రవారం దుర్గ భవాని నవరాత్రి ఉత్సవాలు ఈ రోజు స్వస్తిశ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షణాయనం ఆశ్వీజ శుద్ధ నవమి శుక్రవారం ఈరోజు మహిషాసుర మర్దని దేవి అవతారంలో ఈ నవరాత్రుల్లో మాత్రమే మహా మహిమాన్విత అమ్మవారి ప్రత్యేక పూజలు అభిషేకాలు ప్రతిరోజు చండీ హెూమాలు నిర్వహించి ప్రతిరోజు పలు రకాలు విశేషా అలంకారాలు బ్రహ్మశ్రీ మహా వేద పండితులచే ప్రవచనాలు వేద పండితులచే లలితా సహస్రనామాలతో వేద మంత్రాలచే ప్రతినిత్యం గణపతి పూజ కుంకుమ పూజ అఖండ దీపారాధన లక్ష్మీ గణపతి హెూమం గాయత్రి అన్నపూర్ణాదేవి హెూమం అమ్మవారికి నిత్య పూజలు చండి పారాయణం కుంకుమార్చనలు మహాభిషేకాలు మహా నైవేద్యాలు అతి ఘనంగా వైభవంగా భక్తుల మధ్యలో పిల్లలు పెద్దలు మహిళా మణులు ముత్తైదువులు అందరూ కలిసి హెూమ పూజా కార్యక్రమంలో అమ్మవారికి పంచారతులు పంతులు గార్లచే ఆశీర్వచనములు భక్తి పాటలు భజనలు జరుగు చున్నవి హారతులు తీర్థ ప్రసాదములు సమర్పించబడు చున్నవి అమ్మవారి విశేష పలు అవతారాల దర్శనాలు దర్శించి అనుగ్రహ పాత్రులు అవుతున్నారు విశేష కార్యక్రమం లు జరుగుచున్నవి ఈరోజు ముఖ్య అతిథులుగా తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి గారు తరిగొప్పుల అమరేందర్ ప్రజాపతి గారు టి పి సి సి లీగల్ సెల్ హ్యూమన్ రైట్స్ ఆర్ టి ఐ డిపార్ట్మెంట్ స్టేట్ కన్వీనర్ మరియు బైరమల్ గూడా సీతారాం నగర్ కాలనీ వాసులు ఇరు ప్రక్కల వారిగా చాలామంది భక్తులు అధిక సంఖ్యలో వచ్చి అమ్మవారి తమ భక్తి కొద్దీ పసుపు కుంకుమలు చీర సారీలు ఓడి బియ్యం సమర్పించుకొని అమ్మవారి కృపకు పాత్రులు అవుతున్నారు రవిరాజు గురు స్వామి పోతరాజు సందీప్ యాదవ్ సాయి నితీష్ యాదవ్ సాయి కుమార్ యాదవ్ వేణుగోపాల్ మదన్ శివకృష్ణ ప్రవీణ్ అజయ్ జగన్ బబ్లు శివ తరుణ్ విజయ్ మల్లేష్ ప్రశాంత్ నరేష్ అమృత సాయి ప్రియ సునీత శ్రావణి భవాని తోకల



పద్మ స్వాతి మంజుల పద్మ అవంతిక నందికొండ స్వాతి మరియు కాలనీవాసులు బంధుమిత్రులు విజయదశమి పండుగ ప్రాముఖ్యతను చాటుతూ విశిష్టతను తెలియజేస్తున్నారు చిన్నారులు నవదుర్గల వేషధారణతో శ్రీ శక్తి సామర్థ్యాలను తెలియజేస్తూ మహిషాసుర మర్దిని వద రావణ సంహారం శమీ పూజ ఆయుధ పూజ బొమ్మ ల కొలువు వంటి ఎంతో ఆకర్షనీయంగా జరుపుతుమన సంస్కృతి ఇతిహాసాల గొప్పదనాన్ని ప్రశంసించారు అమ్మవారు శక్తి స్వరూపిణి అని విద్యాసంపదలకు నిలయమని ఆమెను ఆదర్శంగా తీసుకొని ధైర్యంతో సమస్యలను ఎదుర్కోవాలని శక్తి స్వరూపమైన స్త్రీలు మానవుని జీవితంలో అడుగడుగునా ఆసరాగా ఉంటారని అటువంటి ఆడబిడ్డలను గౌరవించడం మన హిందువుల కర్తవ్యం అని ఈ పండుగను ప్రాంతాలవారీగా దసరా బతుకమ్మ రావణ సంహారం మొదలగు పండుగలు విధి విధానాలుగా జరుపుకుంటారని ఆ చల్లని తల్లి కరుణ అందరిపై ఉండాలని అందరికీ మరోసారి దసరా పండుగ బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు అన్న ప్రసాదములు స్వీకరించి అందరూ భజనల తో భక్తి పాటలు పాడుచు చాలామంది భక్తులతో ఆహ్లాదకరంగా అంగరంగ వైభవంగా కార్యక్రమంజరిపి అమ్మవారి సేవలో పాల్గొంటూ ప్రతినిత్యం తీర్థప్రసాదాలు



తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

స్వీకరిస్తూ ఈ కార్యక్రమం లో అన్నప్రసాదాలు వితరణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు ప్రతి ఒక్కరూ అమ్మవారిని దర్శించుకుని అమ్మవారి ఆశీస్సులు పొందుచున్నారు

**-తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు ఒక ప్రకటనలో తెలిపారు**

# యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్ శంకుస్థాపన కార్యక్రమం



తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి




ప్రజా స్వేచ్ఛ

రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం కొందుర్గ్ గ్రామంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న గౌరవ ముఖ్యమంత్రి వర్యులు శ్రీ ఎ.రేవంత్ రెడ్డి గారు, శాసన మండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి గారు, స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ గారు, పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి గారు, చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య గారు, తెలంగాణ రాష్ట్ర TUFIDC ఛైర్మన్ శ్రీ చల్లా నర్సింహ రెడ్డి గారు, జిల్లా కలెక్టర్ శశాంక్ గారు, విద్యాశాఖ కార్యదర్శి బుర్ర వెంకటేశం గారు, విద్యాశాఖ డైరెక్టర్ ఈ వీ నరసింహారెడ్డి గారు... స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**-తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు ఒక ప్రకటనలో తెలిపారు**

## బిజినెస్

# టాటా ట్రస్ట్స్ చైర్మన్‌గా నోయెల్ టాటా నియామకం

టాటా ట్రస్ట్స్ చైర్మన్ గా నోయెల్ టాటా నియమితులయ్యారు. పారిశ్రామికవేత్త, టాటా గ్రూప్స్ గౌరవ చైర్మన్ రతన్ టాటా బుధవారం రాత్రి కన్నుమూసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే టాటా ట్రస్ట్స్ చైర్మన్‌గా నోయెల్‌ను ఎన్నుకుంటూ ట్రస్ట్ బోర్డుల సభ్యులు నిర్ణయం తీసుకున్నారు. టాటా గ్రూప్‌ను హోల్డింగ్ కంపెనీ టాటా సన్స్ నిర్వహిస్తోంది. అందులో టాటా కుటుంబంతో అనుబంధం ఉన్న ఐదు ట్రస్టులు ఉన్నాయి. ఇందులో కీలకమైనవి రెండు. అది సర్ దొరాబ్జీ టాటా ట్రస్ట్. మరొకటి సర్ రతన్ టాటా ట్రస్ట్. టాటా సన్స్‌లో ఈ రెండింటికి ఎక్కువగా వాటాలున్నాయి. ఈ రెండు ట్రస్టులకు కంపెనీలో దాదాపు 52 శాతం వాటా ఉన్నది. ఐదు ట్రస్ట్‌లకు కలిపి టాటా గ్రూప్ హోల్డింగ్స్ కంపెనీలో మొత్తం 67శాతం వాటా ఉన్నది. రతన్ టాటా చనిపోయే వరకు టాటా గ్రూప్స్ గౌరవ చైర్మన్‌గా కొనసాగారు. ప్రస్తుతం ఆయన మరణంతో టాటా ట్రస్ట్స్ చైర్మన్‌గా నోయెల్ టాటా నియమితులయ్యారు. ఇక టాటా ట్రస్ట్స్ చైర్మన్‌పై 13 మంది ట్రస్టీలు ఏకాభిప్రాయం తీసుకున్నారు. వారంతా నోయెల్ టాటానే టాటా ట్రస్ట్‌ల చైర్మన్‌గా ఏకగ్రీవంగా



ఎన్నుకున్నట్లు తెలుస్తోంది. తాజా పరిణామంతో సర్ దొరాబ్జీ టాటా ట్రస్ట్‌కు 11వ చైర్మన్‌గా.. సర్ రతన్ టాటా ట్రస్ట్‌కు ఆరో చైర్మన్‌గా నోయెల్ టాటా నియమితులయ్యారు. నోయెల్ టాటా.. రతన్ టాటా సవతి తల్లి సిమోన్ టాటా కుమారుడు. ఆయన టాటా గ్రూప్‌తో 40 సంవత్సరాలుగా అనుబంధం ఉన్నది. కంపెనీలోని బోర్డుల్లో వివిధ హోదాల్లో పని చేశారు. ట్రెంట్, టాటా ఫైనాన్షియల్ లిమిటెడ్, వోల్టాస్, టాటా ఇన్వెస్ట్‌మెంట్ కార్పొరేషన్‌లకు ఆయన చైర్మన్‌గా ఉన్నారు. టాటా స్టీల్ అండ్ టైటాన్ కంపెనీ లిమిటెడ్ వైస్ ప్రెసిడెంట్‌గా.. సర్ రతన్ టాటా ట్రస్ట్, సర్ దొరాబ్జీ టాటా ట్రస్ట్ బోర్డుల్లో ట్రస్టీగా ఉన్నారు. టాటా ఇంటర్నేషనల్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్‌గా ఆగస్ట్ 2010 నుంచి నవంబర్ 2021 సేవలందించారు.

## రోబో ట్యాక్సీ, రోబో వ్యాన్‌ను పరిచయం చేసిన ఎలాన్ మస్క్



బిలియనీర్ ఎలాన్ మస్క్ తన సృజనాత్మకతతో మరోసారి ప్రపంచం దృష్టిని ఆకర్షించారు. తన సంస్థ రూపొందించిన డ్రైవర్ రహిత కారు 'రోబో ట్యాక్సీ'ని ఆవిష్కరించారు. కాలిఫోర్నియాలోని వార్నర్ బ్రదర్స్ ప్రాంగణంలో జరిగిన 'వీరోబో' కార్యక్రమంలో ఈ ట్యాక్సీని ప్రదర్శించారు. రెండు డోర్లతో ఉన్న ఈ కారుకు స్టీరింగ్ వీల్, పెడల్స్ లేకపోవడం విశేషం. పూర్తిగా ఎలక్ట్రిక్ కారు ఇది. 30 వేల డాలర్ల కంటే తక్కువకే ఇది అందుబాటులో ఉంటుందని మస్క్ పేర్కొన్నారు. సాధారణ వాహనాల కంటే ఇది 10 నుంచి 20 రెట్లు సురక్షితంగా ఉంటుందని టెస్లా సీఈవో వెల్లడించారు. దీన్ని మస్క్ సైబర్ క్యాబ్‌గా పరిచయం చేశారు. 2027 లోపు ఈ ట్యాక్సీని అందుబాటులోకి తెస్తామని ప్రామిస్ చేశారు. ఇదే కార్యక్రమంలో రోబో వ్యాన్‌ను కూడా మస్క్ ఆవిష్కరించారు. 'ది రోబోవాన్' పేరుతో దీన్ని పరిచయం చేశారు. దీని చక్రాలు బయటకు కనిపించవు. మూవింగ్ టోస్టర్ లాగా కనిపించే ఈ వాహనంలో స్టీరింగ్ వీల్, పెడల్స్, డ్రైవర్ ఉండరు. ఇందులో 20 మంది వరకూ ప్రయాణించొచ్చు. సరకులు రవాణా చేసేందుకు కూడా ఉపయోగించుకోవచ్చు. వ్యాన్ లోపలలో ఎంతో లగ్జరీగా, స్పేసియస్‌గా ఉంది. ఇక మస్క్ ఆవిష్కరించిన ఈ 'రోబో ట్యాక్సీ', 'రోబో వ్యాన్' విశేషంగా ఆకట్టుకుంటున్నాయి.

# లయన్స్ డిజిటల్ 'ఫెస్టివల్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్'

దేశంలో అతిపెద్ద ఎలక్ట్రానిక్ రిటైల్ దిగ్గజం రిలయన్స్ డిజిటల్.. 'ఫెస్టివల్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్' ప్రత్యేక ఆఫర్లను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈ దసరా పండుగ సందర్భంగా ఏదైన కార్డుతో కొనుగోలుపై రూ.10 వేల వరకు ఇన్‌స్టంట్ డిస్కౌంట్‌తోపాటు రూ.22,500 వరకు ఇతర ప్రయోజనాలు కూడా కల్పిస్తున్నది. ఈ ఆఫర్లలో భాగంగా రూ.27,499కే 55 ఇంచుల 4కే స్మార్ట్ టీవీ, రూ.1,14, 990కే ఎల్‌జీ ఒలెడ్ ఈవీ 4కే స్మార్ట్ టీవీపై మూడేండ్ల వ్యారెంటీ కల్పిస్తున్నది. అలాగే సామ్‌సంగ్ నియో క్యూలెడ్ 4కే స్మార్ట్ టీవీపై మూడేండ్ల వ్యారెంటీ, 20 శాతం వరకు క్యాష్‌బ్యాక్, దీంతోపాటు 42,490 విలువైన సామ్‌సంగ్ 4కే యూహెచ్‌డీ టీవీని ఉచితంగా ఇస్తున్నది. గృహోపకరణాలపై 15 శాతం వరకు రాయితీతో విక్రయిస్తున్నది

Reliance digital

# ప్రయోగాలకు సిద్ధమైన సూర్యకుమార్

## స్పోర్ట్స్

### మూడో టీ20లో కీలక మార్పులు చేసే అవకాశం



భారత్, బంగ్లాదేశ్ మధ్య టీ20 ఇంటర్నేషనల్ సిరీస్‌లో చివరి మ్యాచ్ హైదరాబాద్‌లోని రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో జరగనుంది. ఈ మ్యాచ్‌లో సూర్యకుమార్ యాదవ్ ప్లేయింగ్-11లో కొన్ని మార్పులు చేయవచ్చు. భారత్ వరుసగా రెండు మ్యాచ్‌లు గెలిచి సిరీస్‌ని కైవసం చేసుకుంది. ఇప్పుడు బంగ్లాదేశ్‌ను క్లీన్‌స్వీప్ చేయడంపైనే ఆ జట్టు దృష్టి ఉంది. భారత్ సిరీస్‌ని చేజిక్కించుకుంది. కాబట్టి సూర్యకుమార్ కొన్ని ప్రయోగాలు చేసేందుకు సిద్ధమయ్యాడు. మూడో టీ20 మ్యాచ్‌లో వికెట్‌కీపర్ బ్యాట్స్‌మెన్ సంజూ శాంసన్‌ను తొలగించవచ్చు. సంజూ శాంసన్ ఈ సిరీస్‌లోని మొదటి మ్యాచ్‌లో బ్యాటింగ్ చేశాడు. కానీ, భారీ ఇన్నింగ్స్ ఆడడంలో విజయం సాధించలేకపోయాడు. ఈ మ్యాచ్‌లో 29 పరుగులు చేసి అవుటయ్యాడు. అదే సమయంలో రెండో టీ20 ఇంటర్నేషనల్ మ్యాచ్‌లో శాంసన్ 10 పరుగులు మాత్రమే చేయగలిగాడు. ఈ రెండు మ్యాచ్‌ల్లోనూ శాంసన్ ఓపెనర్‌గా వచ్చాడు. ఇటువంటి పరిస్థితిలో, అతన్ని చివరి మ్యాచ్‌లో ప్లేయింగ్ -11 నుంచి తొలగించవచ్చు. అతని స్థానంలో జితేష్ శర్మకు అవకాశం లభించవచ్చు అని తెలుస్తోంది. యువ ఫాస్ట్ బౌలర్ హర్షిత్ రాణా ఈ మ్యాచ్‌లో అరంగేట్రం చేయవచ్చు. అర్ష్‌దీప్ సింగ్ స్థానంలో అతనికి ప్లేయింగ్-11లో అవకాశం ఇవ్వవచ్చు. చివరి మ్యాచ్‌లో అర్ష్‌దీప్‌కు విశ్రాంతి ఇవ్వవచ్చు. మయాంక్ యాదవ్ ఇప్పటివరకు కేవలం 2 టీ20 మ్యాచ్‌లు మాత్రమే ఆడాడు. అతనికి విశ్రాంతి ఇవ్వకపోవచ్చు. ఇది కాకుండా, వరుణ్ చక్రవర్తికి విశ్రాంతి ఇవ్వబడుతుందని భావించలేదు. ఎందుకంటే, అతను మూడేళ్ల తర్వాత జట్టులోకి తిరిగి వచ్చిన తర్వాత అద్భుతంగా ప్రదర్శన ఇచ్చాడు. ప్లేయింగ్ ఎలెవన్‌లో మార్పు ఉండవచ్చు. వాషింగ్టన్ సుందర్‌కు విశ్రాంతి లభించవచ్చు. అతని స్థానంలో ఇప్పటి వరకు బెంచ్‌లో ఉన్న తిలక్ వర్మను తీసుకోవచ్చు. నితీష్ రెడ్డి, హార్దిక్ పాండ్యా, రియాన్ పరాగ్ జట్టులో కొనసాగడం ఖాయంగా కనిపిస్తోంది.

భారత్ ప్రాబబుల్ ప్లేయింగ్-11.. అభిషేక్ శర్మ, నితీష్ రెడ్డి, సూర్యకుమార్ యాదవ్, జితేష్ శర్మ (వికెట్ కీపర్), రింకు సింగ్, హార్దిక్ పాండ్యా, తిలక్ వర్మ, ర్యాన్ పరాగ్, వరుణ్ చక్రవర్తి, హర్షిత్ రాణా, మయాంక్ యాదవ్.

## రోహిత్ శర్మ అద్భుతంగా ఆడగలడు

### రోహిత్ శర్మకు టాలెంట్ దేవుడిచ్చిన బహుమతి

### టీమ్ఇండియా మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోని



భారత క్రికెట్ చరిత్రలోనే అంతర్జాతీయ వన్డేల్లో ఏకంగా మూడు డబుల్ సెంచరీలు చేసి చరిత్ర సృష్టించాడు కెప్టెన్ రోహిత్ శర్మ. 2007లో వన్డేల్లో అరంగేట్రం చేసిన రోహిత్.. మొదటి మూడు మ్యాచ్‌ల్లో మిడిల్ ఆర్డర్‌లో బ్యాటింగ్ చేసేవాడు. ఆ తర్వాత అతడి నాలుగో వన్డే మ్యాచ్ నుంచి జట్టులో ఓపెనర్‌గా ఆడిన మొదటి మ్యాచ్‌లోనే 93 బంతుల్లో 83 పరుగులు చేసి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. ఆ ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో రోహిత్ దూకుడు ప్రదర్శనతో భారత జట్టు 48 ఓవర్లలోనే 258 పరుగులు చేసి 3-1 తేడాతో సిరీస్‌ని దక్కించుకుంది. అయితే తాజాగా ఈ మ్యాచ్‌లో రోహిత్ ఆటతీరుని గుర్తు చేసుకున్నాడు టీమ్ఇండియా మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోనీ. రోహిత్ శర్మకు టాలెంట్ దేవుడిచ్చిన బహుమతి అంటూ కొనియాడాడు. 'రోహిత్ శర్మ అద్భుతంగా ఆడగలడు. అతడి ఆటతీరుకి నేను చాలా సంతోషిస్తున్నాను. అతడికి టాలెంట్ దేవుడిచ్చిన బహుమానం. ఇలాంటి ఇన్నింగ్స్ ఆడటం రోహిత్‌కి చాలా అవసరం. జట్టులో గొప్ప స్థాయికి చేరుకోవడానికి ఇలాంటి ప్రదర్శన ఆత్మవిశ్వాసాన్నిస్తుంది. వ్యక్తిగతంగా అతడు ఆడే విధానానికి నేను చాలా ఆనందంగా ఉన్నాను. అప్పుడు రోహిత్, మనోజ్ తివారిలు జట్టులో ఓపెనర్లుగా ఉన్నారు. ఇద్దరిలో ఒకరు కచ్చితంగా దూకుడుగా ఆడేవాళ్లు ఉండాలనుకున్నాం. మనోజ్ అలాంటి ప్రదర్శన చేయలేదు. కాబట్టి రోహిత్ దాన్ని సవాలుగా తీసుకున్నాడు. అప్పటి నుంచి ఇప్పటివరకు ఓపెనర్‌గా మంచి ప్రదర్శనలు ఇస్తున్నాడు' అంటూ ధోనీ రోహిత్‌ను ప్రశంసించాడు. కాగా రోహిత్ 265 వన్డే మ్యాచ్‌ల్లో 10,866 పరుగులు చేశాడు. ఇదిలా ఉండగా, హిట్‌మ్యాన్ తన 16ఏళ్ల కెరీర్‌లో ఎన్నో రికార్డులు నమోదు చేశాడు. వన్డే చరిత్రలో మూడు డబుల్ సెంచరీలు చేసిన ఏకైక ఆటగాడిగా నిలిచాడు రోహిత్. 2014లో శ్రీలంకతో జరిగిన వన్డేలో అత్యధిక స్కోర్(264) చేసి రికార్డు సృష్టించాడు.

# హైదరాబాదీ క్రికెటర్ మహ్మద్ సిరాజ్‌కు డీఎస్పీ పోస్టు

హైదరాబాదీ, టీమిండియా క్రికెటర్ మహ్మద్ సిరాజ్‌కు ఇంటి స్థలం, ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించిన సంగతి తెలిసిందే. ఈ ఏడాది ఆగస్టు నెలలో జూబ్లీహిల్స్ రోడ్ నంబర్ 78లో 600 చదరపు గజాల స్థలాన్ని సిరాజ్‌కు కేటాయిస్తూ రెవెన్యూ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. తాజాగా సిరాజ్‌కు డీఎస్పీ పోస్టు కేటాయించారు. ఈ మేరకు రాష్ట్ర డీజీపీ జితేందర్ సిరాజ్‌కు డీఎస్పీ నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం, పోలీసు శాఖకు సిరాజ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అంతర్జాతీయ క్రికెట్ భారత దేశానికి, మన తెలంగాణ రాష్ట్రానికి గొప్ప పేరు, గౌరవాన్ని తెచ్చాడంటూ మొహమ్మద్ సిరాజ్‌ను సీఎం



అభినందించారు. టీ20 వరల్డ్ కప్‌ను గెలిచిన అనంతరం హైదరాబాద్‌కు చేరిన సిరాజ్ మంగళవారం ఉదయం రేవంత్‌రెడ్డిని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. సిరాజ్‌ను సీఎం ఘనంగా సన్మానించారు. సిరాజ్ అంతర్జాతీయ క్రికెట్‌లో తన అద్భుతమైన ప్రతిభను ప్రదర్శిస్తున్నాడని, అందుకే ఈ రోజు అత్యున్నత స్థాయి క్రికెటర్లలో ఒకడిగా పేరు సంపాధించాడని సీఎం ప్రశంసించారు. భారత ప్లేయర్‌గా ఏడేండ్లుగా సేవలు అందిస్తుండటమేకాక, ఐసీసీ టీ20 వరల్డ్ కప్ టీమిండియా గెలుపు బృందంలో సిరాజ్ ఉన్నారు. ఆ తర్వాత హైదరాబాద్‌లో అడుగుపెట్టిన సిరాజ్‌కు హైదరాబాద్‌లో క్రికెట్ అభిమానులు ఘన స్వాగతం పలికారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా సిరాజ్‌ను సన్మానించింది.




Printed, published and Owned by Tarigoppula Mahender, Printers Karshak Art Printers,Hyderabad
and Published by office 2-6-376, Jaipuri Colony, Nagole Village, Uppal Mandal, District Ranga Reddy,Post GSI, 500068-Telangana
RNI No. APTEL/2012/46853. E Mail. ID: prajaswecha@gmail.com, Web Site, www.prajaswecha.com cell 9381910611,7989289492